

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 27 | ఫిబ్రవరి | 2026 | పేజీలు : 19


## వరంగల్ జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు

పోలీసుల తనిఖీ.... బాంబు లేదని నిర్ధారణ



3 లో



# ఆశల ఆప్షన్ ఎవరికో

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్, మున్సిపాలిటీలో నూతన పాలక వర్గాల ఏర్పాటు పూర్తి కావడంతో ఇప్పుడు అందరి చూపు కో ఆప్షన్ సభ్యుల భర్తీ పై పడింది. పుర ఎన్నికల్లో పోటీకి అవకాశం దక్కని, ఎన్నికల సమయంలో కష్టపడిన సీనియర్ నేతలకు కో ఆప్షన్ పదవులు ఇస్తామని అధికార, విపక్ష పార్టీల నేతలు సైతం బుజ్జగింపులు చేశాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధికార పార్టీ హస్త గతం చేసుకోవడంతో పట్టణ అభివృద్ధికి మిగతా 2లో..

- కౌన్సిలర్ తో సమాన హోదా
- కో ఆప్షన్ పదవుల పై పలువురి కన్ను
- ఆశావహుల్లో ఉత్కంఠ
- టికెట్ దక్కనివారి చూపు వాటి పైనే

## అదుపు తప్పి రిజర్వాయర్ లోకి దూసుకెళ్లిన కారు

ఒకరు మృతి, మరొకరికి గాయాలు



2 లో

## ఉమ్మడి వరంగల్ లో జిల్లా కలెక్టర్ల బదిలీలు




2 లో

## మహిళ సాధికారతకు ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

మహిళలకు అన్ని రంగాలలో హక్కులు కల్పించాలని

ప్రత్యేక పథకాలను అమలులోకి తీసుకు వస్తున్నాం

కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ చేస్తున్నాం

60 సంవత్సరాలు దాటిన వయోవృద్ధుల సంఘాల ఏర్పాటు

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

2 లో



## నిట్ వరంగల్‌లో ఘనంగా ప్రారంభమైన స్ప్రింగ్‌స్ప్రీ 2026

యూరప్ షూటింగ్ నుండి నేరుగా విచ్చేసిన అదివి శేష్




2 లో



## కొమ్మాల జాతరకు రండి..!

మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం అందజేసిన సర్పంచ్‌లు,అభిమానులు

2 లో



అదుపు తప్పి రిజర్వాయర్ లోకి

# దూసుకెళ్లిన కారు

ఒకరు మృతి, మరొకరికి గాయాలు



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి26,మేజర్ న్యూస్ (సూర్య ):అదుపుతప్పి కారు పల్టీలు కొడుతూ రిజర్వాయర్ లోకి దూసుకెళ్లి ఒకరు మృతి మరొకరికి గాయలైన సంఘటన జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలంలోని దేశాయ్ తండా సమీపాన చోటు చేసుకుంది.బంధువులు, పోలీసుల కథనం ప్రకారం దేశాయ్ తండాలో బుధవారం జరిగిన వివాహ వేడుకకు వచ్చిన రఘునాథ్ పల్లి మండలం కూసుంబాయి తండాకు చెందిన దారావత్ చరణ్, దేశాయ్ తాండకు చెందిన భూక్య పవన్ (17) ఇద్దరు కలిసి గురువారం మధ్యాహ్న సమయంలో స్టేషన్ ఘనపూర్ కు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది.ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న భూక్య పవన్ మృతి చెందగా చరణ్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.సమాచారం తెలుసుకున్న,పోలీసులు,రెవెన్యూ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్ళతో గాలింపు చర్యలు చేపట్టారు. ఫైర్ సిబ్బందితో కలిసి సుమారు గంట పాటు గాలించంగా మృతదేహం లభ్యమైంది.మృతుడు పవన్ భూక్య జ్యోతిగణేష్ దంపతుల పెద్దకుమారుడు హైదరాబాద్ లో ఐటిఐ చేస్తున్నాడు. తమ సమీప బంధువు వివాహానికి వచ్చి మృత్యువాత పడ్డాడు.పవన్ మృతితో కుటుంబ సభ్యులు,బంధువులు కన్నీరు మున్నీరయ్యారు.గాయలపాలైన చరణ్ హైదరాబాద్ లో కారు డ్రైవర్ గా పని చేస్తున్నాడు.

## కొమ్మాల జాతరకు రండి..!

### మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం అందజేసిన సర్పంచ్‌లు,అభిమానులు

గీసుగొండ ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని కొమ్మాల గుట్టలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలోజరుగుతున్న శ్రీ విశ్వావసు నామ సంవత్సర బ్రహ్మోత్సవాల జాతర సందర్భంగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కొండా అభిమానులు ,కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి జాతరకు రావలసిందిగా జిల్లా నాయకులు,రాంపురం సర్పంచ్ రడం భరత్ ఆధ్వర్యంలో ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సూర్య తండా సర్పంచ్ బానోతు రాఘవేంద్ర,కొమ్మాల సర్పంచ్ కన్నెబోయిన యమునా ప్రవీణ్,దశ్రు తండా సర్పంచ్ కేలోతు అమృత బిక్షపతి,మనుగొండ సర్పంచ్ పేర్ల శ్రవణ్ మంత్రిని కలసి జాతరకు హాజరుకావాలని ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేవస్థానంలో నిర్వహించనున్న స్వామివారి కళ్యాణ మహోత్సవం, బండ్లు తిరుగుట,రాత్రి రథోత్సవం వంటి ప్రధాన కార్యక్రమాలు భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించబడనున్నట్లు తెలిపారు.ఈ బ్రహ్మోత్సవాలు ప్రాంతీయ ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సూర్య తండా గ్రామ పార్టీ అధ్యక్షులు లావుడ్య రాజన్న,సూర్య తండా పాలకవర్గ సభ్యులు ,ప్రముఖులు పాల్గొన్నారు.

# మహిళ సాధికారతకు ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

గోవిందరావుపేట, ఫిబ్రవరి 26 (మేజర్ న్యూస్ సూర్య): మహిళ సాధికారతకు ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, మహిళలకు అన్ని రంగాలలో అభివృద్ధి లోకి తీసుకురావడానికి ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నామని, కోటి మంది మహిళలకు కోటి చీరలను పంపిణీ చేస్తున్నామని , వయో వృద్ధులకు భరోసా కల్పించడం కోసం 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు ప్రత్యేక మహిళా సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. గురువారం గోవిందరావుపేట మండలం పసర గ్రామంలో మంత్రి దనసరి సీతక్క పంచాయతీరాజ్ శాఖ ద్వారా 10 లక్షల రూపాయల నిధులతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా గ్రామ సంఘాల భవనాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మహిళా సంఘాల ఉన్నతి తెలంగాణ ప్రగతి అనే లక్ష్యంతో మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి పథం లోకి తీసుకురావడానికి ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నామని ఈ పథకం ద్వారా అనేకమంది మహిళలు వివిధ వ్యాపార రంగాలలో రాణిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాలలో ఉండే





మహిళా సంఘాలు సమావేశాలకు నిర్వహించుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో వారికి శాశ్వత భవనాలు నిర్మించాలని దానిలో భాగంగానే జిల్లాకు దాదాపు 42 శాశ్వత భవనాలు మంజూరు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. మేడారం శ్రీ సమ్మక్క సారమ్మ మహా జాతరలో మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, వీటి ద్వారా వారికి రెట్టింపు ఆదాయం లభించిందని , మహిళలు స్వశక్తితో ఎదగడానికి వారికి సకాలంలో వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి ఆర్థిక అభివృద్ధికి పాటుపడడం జరుగుతుందని పేర్కొన్నారు. 60 సంవత్సరాలు నిండిన మహిళలకు కూడా ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేయడమే కాకుండా సంఘంలోని సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయలు ఆర్థిక బీమా కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, డిఆర్ డిఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశల ఆప్షన్ ఎవరికో

మొదటి పేజీ తరువాయి..

సలహాలు, సూచనలు అందిస్తూ చర్చించే అవకాశం ఉన్న కో ఆప్షన్ పదవుల పై పలువురు నేతలు ఆశలు పెట్టుకున్నారు. ఆశించి భంగపడిన వారితో పాటు కొత్త గా నామినేటెడ్ పదవులకు ఆశించే వారు కో ఆప్షన్ పదవుల పై ఆశలు పెట్టుకున్నారు. తమకు అవకాశం కల్పించాలంటూ నేతలకు విజ్ఞప్తి చేస్తున్నారు. పదవులు ఆశించిన పలువురు ఆశావహులు ప్రజాప్రతినిధులు, చైర్మన్ ల చుట్టూ తిరుగు తున్నట్లు సమాచారం. జనరల్ కోటాకు చెందిన కో ఆప్షన్ పదవులకు మాత్రమే గట్టి పోటీ ఉందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.

### టికెట్ దక్కని వారి చూపు వాటి పైనే...

పుర ఎన్నికల్లో టికెట్ దక్కని వారి కో ఆప్షన్ పదువుల దృష్టి సారించారు. అయితే కో ఆప్షన్ సభ్యుల ఎంపిక కోసం మార్గదర్శకాలతో ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేస్తారు. తెలంగాణ మున్సిపల్ చట్టం ప్రకారం కో ఆప్షన్ సభ్యులను నియమిస్తారు. వీరు కౌన్సిలర్ల కు సమాన హోదా కలిగి ఉంటారు. గౌరవ వేతనంతో పాటు ఇతర ప్రోత్సాహకాలు అందచేస్తారు. చైర్మన్ , వైస్ చైర్మన్ ఎన్నికల్లో మాత్రం వీరికి ఓటు హక్కు ఉండదు. కో ఆప్షన్ సభ్యుల ఎంపిక కు పుర కమిషనర్ ప్రత్యేకంగా నోటీఫికేషన్ విడుదల చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. మున్సిపాలిటిలో నలుగురు సభ్యుల కు గానూ ఇద్దరు మైనార్టీ వర్గానికి చెందిన వారు , మరో ఇద్దరు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పై అవగాహన కలిగన వారు ఉండాలి. అందులో ఇద్దరు మహిళ లకు తప్పకుండా అవకాశం కల్పించాల్సి ఉంటుంది. కో ఆప్షన్ సభ్యుల స్థానాలకు దరఖాస్తు చేసుకునే వారు ఆయా మున్సిపాలిటీల్లో ఓటరై ఉండి 21 ఏళ్లు నిండాలి. దరఖాస్తు చేసిన వారిలో సభ్యుల ఎన్నిక కోసం చైర్మన్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించాలి. ప్రతి మున్సిపాలిటీ లో ఒక్కో కేటగిరి నుంచి పదుల సంఖ్య లో పోటీ పడుతున్నట్లు సమాచారం.

## ఉమ్మడి వరంగల్ లో జిల్లా

# కలెక్టర్లు బదిలీలు




హనుమకొండ , ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్, ఉమ్మడి జిల్లా లో కలెక్టర్ల ను బదిలీ చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ గా నియమించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ గా చాహత్ బాజ్ పాయ్ ని నియమిస్తు జిడబ్ల్యూఎంసి ఇన్ చార్జ్ గా కమిషనర్ గా అదనపు బాధ్యతలు అప్పగించారు. జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను బదిలీ చేసి ఆయన స్థానంలో సందీప్ కుమార్ ఝూను నియమించారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ గా పని చేస్తున్న అద్వైత్ కుమార్ సింగ్ ను బదిలీ చేసి ఆయన స్థానంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న స్నేహ శబరీష్ ను నియమించారు. ఏటూరునాగారం ఐటిడిఏ పీవో చిత్ర శర్మ ను కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా బదిలీ చేశారు.

### నిట్ వరంగల్‌లో ఘనంగా ప్రారంభమైన స్ప్రింగ్‌స్ప్రీ 2026

### యూరప్ షూటింగ్ నుండి నేరుగా విచ్చేసిన అదివి శేష్

కాజీపేట, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ సూర్య: నిట్ వరంగల్ వార్షిక సాంస్కృతిక ఉత్సవం స్ప్రింగ్స్ప్రీ 2026 గురువారం ఘనంగా ప్రారంభమైంది. ప్రముఖ సినీ నటుడు అదివి శేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.తెలంగాణ కు గర్వకారణమైన పెరిని నృత్యం ఏడు బృందాల ద్వారా శక్తివంతంగా ప్రదర్శించబడింది. అదివి శేష్ తన ప్రసంగంలో తాను యూరప్లో జరుగుతున్న షూటింగ్ కార్యక్రమాల నుండి నేరుగా నిట్ వరంగల్కు విచ్చేశానని తెలిపారు. స్ప్రింగ్స్ప్రీ 2026 ప్రారంభంతో నిట్ వరంగల్లో సాంస్కృతిక ఉత్సాహం నెలకొంది.

# వరంగల్ జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు

## పోలీసుల తనిఖీ.... బాంబు లేదని నిర్ధారణ

వరంగల్ లీగల్: 26 ఫిబ్రవరి: మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ జిల్లా కోర్టులో సైనేడ్ పాయిజన్ గ్యాస్ ఆర్డీఎక్స్ బాంబు ఉందని ఉదయం 11 గంటల లోపు న్యాయమూర్తులను నిర్దోషి ప్రజలను ఖాళీ చేయించండి అంటూ తెలుగులో ఓ అగంతకుడు పంపిన ఈ మెయిల్ సమాచారంతో గురువారం కోర్టులో కలకలం రేగింది. అప్రమత్తమైన కోర్టు సిబ్బంది వరంగల్ ప్రధాన న్యాయ మూర్తి ఆదేశాలతో పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే బాంబ్ స్క్వాడ్ రంగంలోకి దిగి కోర్టు ప్రాంగణమంతా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి బాంబు లేదని నిర్ధారించారు. అగంతకుని ఈమెయిల్ సమాచారం పై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బాంబు బెదిరింపుతో గురువారం కోర్టు విధులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలో సుబేదారి పోలీసులు అప్రమత్తమై భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. బాంబు బెదిరింపుతో గురువారం కోర్టు విధులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వరంగల్ ,హనుమకొండ జిల్లా కోర్టులకు బాంబు బెదిరింపు రావడంఇది మూడోసారి. బాంబు బెదిరింపుతో జిల్లా కోర్టు ప్రాంగణంలో గురువారంఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వరంగల్ , హనుమకొండ జిల్లా కోర్టుల్లోని సిబ్బంది, న్యాయవాదులు కక్షిదారులు జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రోగయ్యారు.నిత్యం వేలాదిగా న్యాయార్థులు హాజరయ్యే కోర్టులకు ఇటీవలి కాలంలో తరుచూ బాంబు బెదిరింపులు రావడం ఆందోళనకరంగా మారింది.





దీంతో ప్రజలతో పాటు న్యాయమూర్తులు, న్యాయవాదులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.గురువారం వరంగల్ జిల్లా కోర్టుకు వచ్చిన ఈ-మెయిల్ బాంబు బెదిరింపు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగామారింది. ఫేక్ సమాచారంపై కఠిన చర్యలు చేపట్టాలి ఈ సందర్భంగా వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా అత్యధిక జనాభా కలిగిన ప్రాంతమని, వరంగల్, హనుమకొండ న్యాయస్థానాలకు నిత్యం ఇరవై నుంచి ముప్పై వేల మంది కక్షిదారులు, ప్రజలు వివిధ కేసుల నిమిత్తం హాజరవుతారని తెలిపారు. వీరి తరపున వాదించే న్యాయవాదులు రెండువేలకు పైగా ఉంటారని, న్యాయమూర్తులు కూడా స్వేచ్ఛాయుత, భద్రతా వాతావరణంలోనే సమర్థవంతమైన న్యాయపాలన అందించగలరన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో రోజురోజుకూ న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, హత్యల నేపథ్యంలో కోర్టుల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ప్రభుత్వాలకు ఉందని ఆయన స్పష్టం చేశారు. కోర్టు ప్రవేశ గేట్ల వద్దకు వచ్చే వాహనాలు, వ్యక్తులను పూర్తిస్థాయిలో తనిఖీ చేసిన అనంతరమే లోపలికి అనుమతించే విధానాన్ని అమలు చేయాలని సూచించారు. తరుచూ వస్తున్న బాంబు బెదిరింపులు ఎక్కడి నుంచి వస్తున్నాయో పోలీసులు లోతుగా దర్యాప్తు చేసి, దోషులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుని న్యాయస్థానాల భద్రతపై న్యాయవాదులు, ప్రజల్లో విశ్వాసం కలిగించాలని ఆయన డిమాండ్ చేశారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

## అవయవ దానం చేసి మానవత్వాన్ని చాటుకున్న తండ్రి సురిమిళ్ల శ్రీనివాస్



భూపాలపల్లి టౌన్, ఫిబ్రవరి 26, మేజర్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన సింగరేణి కార్మికుడు, క్రికెట్ కోచ్ సురిమిళ్ల శ్రీనివాస్ మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే శ్రీనివాస్ కుమారుడు సురిమిళ్ల నయన్ (30) బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలో జరిగిన బైకు ప్రమా దంలో గాయపడ్డాడు. హన్మకొండ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. ఏకైక కొడుకు మృతి చెందిన పుట్టెడు బాధలో సైతం శ్రీనివాస్ తన కొడుకు అవయవాలు దానం చేసి మంచి మనసును, మానవత్వాన్ని చాటుకొని ఆదర్శంగా నిలిచాడు. కొడుకు అవయవాల దానం పట్ల పలు హర్షం వ్యక్తం చేశారు. శ్రీనివాస్ కు కొడుకు, కూతురు ఉన్నారు. ఏదేమైనా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి గ్రూప్ పరీక్షల కొరకు సన్నద్ధం అవుతున్న కొడుకు మృతితో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. నయన్ మృతి పట్ల బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# మున్సిపల్ అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలి

**తొర్రూర్ లో ఘనంగా మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పదవి బాధ్యతల మహోత్సవం**

**హాజరైన ఎంపీ, పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి**

**ఎంపీ కడియం కావ్య టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

తొర్రూర్ ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ (సూర్య): మున్సిపల్ అభివృద్దే ఏకైక లక్ష్యంగా పనిచేయాలని, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఎంపీ కడియం కావ్య, పీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం తొర్రూరు పట్టణ కేంద్రంలో మున్సిపల్ నూతన చైర్మన్ తూనం శ్రావణ్, వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్ పదవి బాధ్యత మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కార్యవర్గం తొర్రూరు పట్టణ అభివృద్ధికి ప్రజలకు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందే విధంగా కృషి చేయాలన్నారు. పలువార్డులలో ఉన్న సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నిరంతరం ప్రజలు వెంటే ఉంటూ ప్రజల యొక్క కష్టసుఖాలను గుర్తించి తాగునీటి సమస్య డ్రైనేజీ సమస్య సిసి రోడ్ నిర్మాణ పనులు సెంటర్ లైటింగ్, పెండింగ్ లో ఉన్న పనులన్నీ సత్వరమే కొనసాగించే విధంగా పనిచేసే తొర్రూర్ పట్టణ ప్రజల యొక్క మన్ననలు పొందాలని వారు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ప్రజాపాలనను అందిస్తూ అన్ని వర్గాల ప్రజల



సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, దాన్ని దృష్టిలో పెట్టుకొని పురపాలక, పాలకవర్గం ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా దృష్టిసరించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి వార్డ్ కౌన్సిలర్లు ముద్దసాని సురేష్ బసవ బోయిన ఐలమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి మహిళా నాయకులు, వెలుగు మహేశ్వరి, భవాని, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## 2013 చట్టం ప్రకారం డేంజర్ జోన్ భూ సేకరణ

**జెన్కో ఉన్నతాధికారులు**



మల్హార్, ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ సూర్య : 2013 భూ సేకరణ చట్టం ప్రకారం తాడిచెర్ల ఓసీపీ బ్లాక్-1కు డేంజర్ జోన్లో ఉన్న భూములను,ఇండ్లను సేకరిస్తామని జెన్కో ఉన్నతాధికారులు ప్రకటించినట్లుగా తెలుస్తోంది. పదేళ్లుగా డేంజర్ జోన్లో ఉన్న ఇండ్లను తీసుకోవాలని నిర్వాసితులు తమ పోరాటాన్ని ఉదృతం చేసిన నేపథ్యంలో జెన్కో ఉన్నతాధికారుల పిలుపు మేరకు నిర్వా సితులు బుధవారం హైదరాబాద్ లోని మంత్రి శ్రీదర్ బాబు క్యాంపు కార్యాల యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మొదట నిర్వాసితులు మాట్లా డుతూ తమకు న్యాయం చేయాలని చేతులు జోడిచ్చి వేడుకొన్నారు.ఇందుకు జెన్కో అధికారులు డేంజర్ జోన్లో ఉన్న ఇండ్లకు,భూములకు 2013 చట్టం,2010-11 సంవత్సరంలో ఇంటి నెంబర్లు వేసిన ఇండ్లకు మాత్రమే పరిహారం, ఆర్అండ్ఆర్ ప్యాకేజి ఇవ్వడం జరుగుతుందని జెన్కో అధికారులు వెల్లడించారు. ఇందుకు నిర్వాసితులు గగ్గోలు పెట్టి అయ్యా అప్పటి నుంచి తమ కుటుంబాల్లో కొడుకులు, బిడ్డలు ఎదిగారు కదా వారికి కూడా పరిహారం,ప్యాకేజి ఇవ్వాలని విన్నవించారు. ఇందుకు జెన్కో అధికారులు పెదవి విప్పకపోవడం విశేషం తాము ఏళ్లుగా ఓసిపి దుమ్ము,దూళితో నరకయాతన అనుభవిస్తున్నాం న్యాయం చేయాలని మహిళ నిర్వాసితులు మంత్రికి,జెన్కో ఉన్నతాధికారులకు విన్నవించారు.

# సర్పంచ్ లు గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

## రాష్ట్ర మంత్రి సీతక్క

తాడ్వాయి ఫిబ్రవరి 26మేజర్ న్యూస్ సూర్య : నూతన సర్పంచ్ లు వార్డ్ సభ్యులు నూతనంగా ఎన్నికయిన గ్రామ సర్పంచుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి సీతక్క నూతనంగా ఎన్నికయిన ఏటూరునా గారం,తాడ్వాయి,కన్నాయిగూడెం,వాజేడు, వెంకటాపురం మండలాల సర్పంచులకు దిశా నిర్దేశం చేసిన మంత్రి సీతక్క గ్రామాల్లో సర్పంచులు కీలక బాధ్యతను చేపట్టాలి గ్రామంలోని సమస్యలను త్వరగా పరిష్కరించేలా నిర్ణయాలు తీసుకోవాలి గ్రామాభివృద్ధికి నిత్యం కృషి చేస్తేనే గ్రామాభివృద్ధి సాధ్యం ప్రతిరోజూ గ్రామాన్ని శుభ్రం చేపిస్తూ తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి గ్రామంలో విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా గ్రామంలో ఆదాయాలు పెంచే పనుల మీద దృష్టి పెట్టి ఆదర్శ గ్రామంగా నిలిచేలా కృషి చేయాలని నూతన సర్పంచులందరికీ సూచించారు.ప్రతి పనిలో కష్టపడి పనిచేసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు 5రోజుల పాటు శిక్షణ పొందిన సర్పంచులకు సర్టిఫికెట్ అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ



కల్యాణి, డిపిఓ వెంకయ్య,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఇర్ప సుకన్య , మండల పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్, శ్రీ దయాకర్ ఎస్ఐ జగదీష్, మధుకర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలు పెంచాలి

## జిల్లా కలెక్టర్ - డా.సత్య శారద

గీసుగొండ ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ (సూర్య) విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ సత్య శారద ఉపాధ్యాయులకు సూచించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం గీసుగొండ మండలంలోని ఎంపీపీఎస్ ధర్మారం పాఠశాలను సందర్శించారు.ఫౌండేషనల్ లీటరసీ,న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్ )కార్యక్రమం అమలు విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా 2వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న గణిత పరీక్షను పరిశీలించి,విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను అంచనా వేస్తున్న విధానంపై వివరాలు తెలుసుకున్నారు. ఫీల్ ఇన్వెస్టిగేటర్ ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను ఆప్ లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు.విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో అవసరమైన మూలాధార నైపుణ్యాలను పూర్తిగా సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,నేర్చుకునే ప్రక్రియను ఆసక్తికరంగా మరియు ఫలప్రదంగా నిర్వహించాలని సూచించారు.ప్రతి విద్యార్థి ప్రగతిని నిరంతరం



ట్రాక్ చేస్తూ, అవసరమైన అకాడమిక్ సహాయాన్ని అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి బి.రంగయ్య నాయుడు,జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుజన్ తేజ,ఎంఈఓ రవీందర్ పాల్గొన్నారు.





# హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్

హనుమకొండ, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా చాహత్ బాజ్ పాయ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్ ను కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, పలువురు జిల్లా అధికారులు, తహసిల్దార్లు నూతన కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. బాధ్యతలు స్వీకరించేందుకు కలెక్టరేట్ ప్రాంగణానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ కి అదనపు కలెక్టర్, అధికారులు ఘనంగా స్వాగతం పలికి పూల మొక్కలు పుష్పగుచ్చాలను అందించారు. జిల్లా కలెక్టర్ గా కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ గా పని చేసిన స్నేహ శబరీష్ బదిలీపై మహబూబాబాద్ జిల్లాకు కలెక్టర్ గా వెళ్ళగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్



కార్పొరేషన్ కమిషనర్ గా ఉన్న చాహత్ బాజ్ పాయ్ హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు.



## నిరుపేదలకు వరం కల్యాణ లక్ష్మి చెక్కులు

### మంత్రి సీతక్క

తాడ్వాయి ఫిబ్రవరి 26మేజర్ న్యూస్ సూర్య : మేడారంలోని హరిత హోటల్ లో ఎస్ ఎస్ తాడ్వాయి మండల పరిధిలోని 25 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి / షాది ముభారక్ చెక్కులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పంపిణీ చేశారు. నిరుపేదలకు ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, ట్రస్ట్ బోర్డ్ చైర్ పర్సన్ ఇర్ప సుకన్య సునీల్ దొర, మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్, సర్పంచ్ పీరిల భారతి వెంకన్న, మండల ఉపాధ్యక్షుడు ఇప్ప నాగేశ్వరరావు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేయంటిపిలో పెండింగ్ పనులను పూర్తి చేయాలి

### మెగా టెక్స్ టైల్ పార్క్ లో అభివృద్ధి పనులు పరిశీలించిన కలెక్టర్



గీసుగొండ ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ (సూర్య)కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కేయంటిపి పనులను స్వయంగా సందర్శించి సమగ్రం గా పరిశీలించారు. పార్కో రహదారుల నిర్మాణం,ఆర్ఓబీ,బ్రిడ్జ్ పనులు, గ్రీన్ఫీల్ నేషనల్ హైవే నుండి టెక్స్ టైల్ పార్క్కు రహదారి మార్గం ఏర్పాటు,విద్యుత్ సరఫరా,నీటి వసతి తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిని కలెక్టర్ వివరంగా సమీక్షించారు.పనుల నాణ్యత,వేగం మరియు సమయపాలనపై సంబంధిత అధికారులకు తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.పెండింగ్లో ఉన్న పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా ఆర్ అండ్ బి శాఖ అధికారులు,నేషనల్ హైవేస్ అథారిటీ ప్రతినిధులు, జి.రాజ్కుమార్,తహసీల్దార్ రియాజుద్దీన్,అధికారులు తమ తమ శాఖల పరిధిలో జరుగుతున్న పనుల వివరాలను జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు.పార్క్ అభివృద్ధి పనులను వేగవంతం చేసి, పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి,ఆర్డీవో సుమ,జిల్లా పరిశ్రమల మేనేజర్ స్వామి పాల్గొన్నారు.



# ఇది ప్రజా సంక్షేమ ప్రభుత్వం

### మహిళలకు ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం
### పరకాల ఎమ్మెల్యే - రేవూరి ప్రకాష్ రెడ్డి
### ప్యాషన్ డిజైనింగ్ లో నైపుణ్యం పొందాలి....కలెక్టర్ సత్య శారద
### జాన్ పాకలో మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

గీసుగొండ ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.మండలంలోని16 వ డివిజన్ జాన్ పాకలోని రిసార్ట్ లో ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి







కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొని మైనార్టీ మహిళలకు మొత్తం 87 మదికి గాను 50 కట్టుమీషన్లు పంపిణీ చేశారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడు తూ....మైనార్టీ మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అను నిత్యం కృషి చేస్తుందని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చెయ్యడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం అని అన్నారు.కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో స్థానికులకే అవకాశాలు వచ్చేలా చూస్తామని అన్నారు.కుట్టు మిషన్ ప్యాషన్ డిజైన్లో మంచి పట్టు సాధించేలా డీఆర్డీఏ ద్వారా ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు.కలెక్టర్ సత్యశారద నిధుల నుండి మైనార్టీ లకు ట్రైనింగ్ కేంద్రాలు ఏర్పాటు చెయ్యడానికి కృషి చెయ్యాలి అని వాటికి తోడు సిఆర్ ఆర్ నిధులు సమకూర్చడం జరుగుతుందని అన్నారు.పురపాలక ఎన్నికల వలన సంగెం మండలంలో ఏర్పాటు చెయ్యవలసిన మహిళా కుట్టు మిషన్ కొంచం ఆలస్యం అయిందని త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా ప్రతినెల రూ.6500 కోట్ల అప్పు చెల్లిస్తున్నామని,సంక్షేమ పథకాలకే నెలకు రూ.7వేల కోట్లు ఖర్చు అవుతుందని,నిమ్స్ హాస్పిటల్ తరహాలో వరంగల్ లో హాస్పిటల్ నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధి పేరిట బిఆర్ఎస్ ప్రభుత్వం వేల కోట్లు దోచుకుందని మండిపడ్డారు. అనంతరం కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని,మహిళలు కుట్టుమిషన్ ద్వారా ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ టి.రమేష్,ఆర్డీవో సుమ,తహసిల్దార్ ఎండి రియాజుద్దీన్,కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఆఫ్రిన్,స్థానిక నాయకులు మహమ్మద్ ఇమ్రాన్ జానీ,16 డివిజన్ అధ్యక్షులు దుపాకీ సంతోష్,ఎండి జానీ తదితరులు పాల్గొన్నారు.







## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విస్తరణ ఉపన్యాసం

తొర్రూర్ ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం మెడిసినల్ కెమిస్ట్రీ లో విస్తరణ, డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విస్తరణ ఉపన్యాసం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ తొర్రూర్ మరియు ఎస్ . ఆర్ బి.జీ .ఎన్. ఆర్ గవర్నమెంట్ ఆరట్స్ సైన్స్ కాలేజ్ (అటానమస్), ఖమ్మం. మధ్య ఉన్న ఎం ఓ యు ఒప్పందంలో భాగంగా జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ సి.హెచ్ సుధాకర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ ముఖ్యఅతిథిగా పాల్గొని మెడిసినల్ కెమిస్ట్రీ, ప్రాముఖ్యత, ఔషధాల తయారీలో రసాయన శాస్త్రం పాత్రపై చక్కగావివరించారు. సుధాకర్ షుగర్ పేషెంట్స్ ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని సార్బిటమోల్ ఔషధం గురించి చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వి. శాంతి కుమార్, అధ్యాపకు రాలు డాక్టర్ అంజుం ఆరా పాల్గొన్నారు. సహ విభాగా లైన బోటని విభాగాధిపతి డాక్టర్ డి. పార్వతి గారు, జువాలజీ విభాగాధిపతి డాక్టర్ టి.శారద గారు మరియు ఆయా డిపార్ట్మెంట్ల ఫ్యాకల్టీ మెంబర్స్ విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మొత్తం 42 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఈ కార్యక్రమం నిర్వహణకై కెమిస్ట్రీ విభాగాన్ని అభినందించారు. విస్తరణ ఉపన్యాసకులుగా హాజరైన అసిస్టెంట్ ప్రొఫెసర్ సి.హెచ్.సుధాకర్ నీ వార్ని పంపిన ప్రిన్సిపాల్ ని ప్రత్యేకంగా అభినందించారు.సుధాకర్ ని శాలువ తో సన్మానించారు.




# ప్రాధాన్యత రంగాలకు రూ. 2971.20 కోట్ల రుణ లక్ష్యం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
### సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే
### గండ్ర సత్యనారాయణ రావు




భూపాలపల్లి సూర్యప్రతినిధి ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్:ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రాధాన్యతా రంగాలకు రూ. 2971.20 కోట్ల రుణాలు అందించడం లక్ష్యంగా నిర్ణయించగా, డిసెంబర్ నెలాఖరు నాటికి రూ. 1937.21 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా కన్సల్టేటివ్ కమిటీ, జిల్లా స్థాయి రివ్యూ కమిటీ, జిల్లా స్థాయి ఇంప్లిమెంటేషన్ కమిటీ సమావేశాలు నిర్వహించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కమిటీ నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. మున్సిపల్, గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.పంట రుణాలు, ఎం.ఎస్.ఎం.ఈ, హౌసింగ్, విద్య, వ్యవసాయ రుణాల పురోగతిని సమీక్షించారు. ప్రభుత్వ పథకాల అమలులో లబ్ధిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా రుణాలు అందించాలని స్పష్టం చేశారు. పెండింగ్లో ఉన్న యూనిట్ల రుణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని బ్యాంకు అధికారులకు సూచించారు.రికవరీ శాతం పెంపుకు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న నిధులను బ్యాంకర్లు నిర్లక్ష్యం చేయొద్దని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమ, కోళ్ల ఫారాలు, సెరికల్చర్ వంటి రంగాలకు అధిక రుణాలు మంజూరు చేయాలని సూచించారు.

### రైతులకు సకాలంలో రుణాలు అందించాలి
### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ



ప్రాధాన్యత రంగాలకు సకాలంలో రుణాలు అందించాలని సూచించారు.పంట రుణాలు చెల్లించిన రైతులకు పునరుద్ధరణ (రెన్యూవల్) చేయడం లేదని, ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని ఆపుతున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. రెన్యూవల్ కాక ఇబ్బందులు పడుతున్న 100 మంది రైతులను చూపిస్తానని తెలిపారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా అవగాహన కల్పించి రుణ వసూళ్లు చేయాలని సూచించారు. బ్యాంకర్లు ప్రజలు, రైతులతో సానుకూల సంబంధాలు కొనసాగించాలని, అప్పుడే లావాదేవీలు మెరుగుపడతాయని స్పష్టం చేశారు.మొండి కేసుల వివరాలు అందిస్తే వసూలు బాధ్యత తానే తీసుకుంటానని తెలిపారు. కొంతమంది బ్యాంకర్ల వల్ల నిజాయితీ గల రైతులు ఇబ్బంది పడుతున్నారని వ్యాఖ్యానించారు. ఈ ప్రాంతంలో డైరీ యూనిట్లకు మంచి అవకాశాలు ఉన్నందున వాటి స్థాపనకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, ఆర్బీఐ ఎల్డీఓ యశ్వంత్ సాయి, నాబార్డ్ డీడీఎం చంద్రశేఖర్, యూబీఐ డిజిఎం, టీజీబీ ఆర్ఎం, ఎల్డిఎం ఎ. తిరుపతి, జిల్లా అధికారులు, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అలంకారప్రాయంగా సీసీ కెమెరాలు



కన్నాయిగూడెం, ఫిబ్రవరి 26(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి గ్రామ పంచాయతీ బోరుగూడెం వద్ద ఏర్పాటుచేసిన ప్రభుత్వ గిరిజన ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంక్ )నందు సీసీ కెమెరాలు పనిచేయడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇదే బంకులో గతంలో సీసీ కెమెరాలు లేకపోవడంతో బంక్ ఇంచార్జి విధుల్లో నిర్లక్ష్యం చేయడంతో సిబ్బంది ఇంధనం అమ్మగా వచ్చిన డబ్బులను స్వాహా చేసినట్లు సమాచారం. గతంలో జరిగిన తప్పులు మళ్ళీ మళ్ళీ జరగకుండా గతంలో జీసీసీ అధికారులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయని స్థితిలో ఉన్నట్టు సమాచారం.ఇప్పటికైనా జీసీసీ అధికారులు స్పందించి సీసీ కెమెరాలు పనిచేసేలా చూడాలని అధికారులను ప్రజలు కోరుకోవడం జరుగుతుంది. అధికారులు అలసత్వం చేస్తే గతంలో జరిగిన అవినీతి మరల జరిగే అవకాశం ఉందని తక్షణమే అధికారులు స్పందించాలని వాహనదారులు కోరుకుంటున్నారు. గిరిజన ఫిల్లింగ్ స్టేషన్ నందు సీసీ కెమెరాలు పనిచేయడం లేదని జీసీసీ డీఎం వాణిని చరవాణి ద్వారా సంప్రదించగా ఆమె అందుబాటులోకి రాలేదు.






# నిందితులను కఠినంగా శిక్షించాలి

### బిసి సంక్షేమ సంఘం మండల ఇంచార్జి జక్కం రాజేందర్

### బిసి కుల సంఘాల ఆధ్వర్యంలో కోవ్వొత్తుల ర్యాలీ

మల్వార్, ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ సూర్య : నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజక కులస్తులపైన దాడి చేసి, ఒక పసిపాప మృతికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని బిసి సంక్షేమ సంఘం మండల ఇంచార్జీ జక్కం రాజేందర్, బిసి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన తాడిచెర్లలో బిసి జేఏసీ కుల సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి మృతి చెందిన బేబీ మౌనిక ఆత్మ శాంతికి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా, కుమ్మెర గ్రామంలో ఈనెల 18 వ తేదీన శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా, రజక కుటుంబం స్వామివారి దర్శనం కోసం టికెట్టు లేకుండా గుడిలోకి ప్రవేశించారని గ్రామ సర్పంచ్, మరియు అగ్రకుల పెత్తందారులు రజకులను దుర్భాషలాడుతూ, విచక్షణ రహితంగా దాడి చేసి, అసభ్య పదజాలం తో దూషించి, రెండు నెలలు నిండిన పసిపాపని నిర్దాక్షిణ్యంగా, కిరాతకంగా తన్ని చంపడం దురహంకార చర్య అని, ఇంత దారుణానికి ఒడి గట్టిన అగ్రకుల పెత్తందారులు అధికారులు విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని అన్నారు. వెంటనే ప్రభుత్వం ఈ సంఘటన పై స్పందించి



నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల నాయకులు కోడిపుంజుల ఓదెలు, నడిగోట రవి, పైడాకుల మహేష్, రాచర్ల చందు, పైడాకుల సంపత్, సుంకరి సత్తన్న, పైడాకుల విగ్నేష్ మహేందర్, బాపు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీ ప్రజల మంచి నీటి కొరకు పైప్ లైన్ నిర్మాణం

### సొంత ఖర్చులతో పైప్ లైన్ వేసిన మహమ్మద్ కరీం

జఫర్ ఘడ్, ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని వడ్డే గూడెం ఎస్సీ కాలనీలో గత 2నెలల క్రితం 12వ వార్డ్ మెంబెర్ తాటికాయల రాజేందర్ వార్డులో వాటర్ సమస్య వుంది ని సహకారం కావాలి అని కోరగా వెంటనే స్పందించి మొహమ్మద్ కరీం 30 వేల రూపాయలతో పైప్ లైన్ నిర్మాణం పూర్తి చేశారు. అలాగే 11వ వార్డులో వాటర్ పైపలైన్ సమస్య వుంది అన్న అని 11వార్డ్ మెంబెర్ తాటికాయల కిరణ్ కోరగా వారు మానవత్వం తో వెంటనే స్పందించి 250పిట్స్ రూ. 40.000 నలభై వేల రూపాయలతో తన సొంత ఖర్చులతో పైపలైన్ వేసి దాహం తీర్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మహమ్మద్ ఖరీదు గంగ సన్మానించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుల్ల మోహనరావు, బండి నర్సయ్య టీ. యాకయ్య టీ నర్సయ్య మారాపెల్లి బాబు



,టీ ఎల్లయ్య టీ రాజు ,టీ హరికృష్ణ , ఎల్లయ్య , యాకయ్య సహోరాజ్ టీ శివ టీ సురేష్ ,టీ వరుణ్ , నాగరాజు, టీ రామకృష్ణ, మొహమ్మద్ ముజ్జు మొహమ్మద్ హబీబ్ ఖాన్, మొహమ్మద్ అజీమ్, మొహమ్మద్ ఫయాజ్ మొహమ్మద్ సమీర్, షేక్ సమీరు, మొహమ్మద్ అజ్జు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు

# నేడు భద్రకాళి బండ్ వద్ద రాకెట్ ప్రయోగం ట్రయల్ రన్

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



హనుమకొండ, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ సూర్య: జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా భద్రకాళి బండ్ ప్రొమినాడ్ వద్ద నిర్వహించనున్న రుద్రమ-1 రాకెట్ ప్రయోగానికి ముందు ట్రయల్ రన్ను శుక్రవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ తెలిపారు. కార్యక్రమానికి సంబంధించి అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు.గురువారం సాయంత్రం హనుమకొండ కుడా కార్యాలయంలో పోలీస్, రెవెన్యూ, విద్యా, కుడా, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో పాటు రాకెట్ రూపకర్త శశాంక్ భూపతి, ఎన్ఐటి ప్రొఫెసర్ అంజన్ కుమార్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు తదితరులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈనెల 28వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రకాళి బండ్ పై రాకెట్ ప్రయోగం నిర్వహించనున్న నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లపై సమీక్షించారు. భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సదుపాయాలు, ప్రజల రాకపోకలు, సమన్వయ విధానాలు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ, 28వ తేదీన సాయంత్రం 5:30 గంటలకు భద్రకాళి బండ్ వద్ద రాకెట్ లాంచింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి 4:30 గంటల వరకు కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించనున్న సమావేశంలో ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా ఫౌండర్ సెక్రటరీ ,డైరెక్టర్ ఎన్. రఘునందన్ కుమార్, ఇస్రో విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ శేషగిరిరావు వెల్లంకి రాకెట్ ప్రయోగంపై ప్రసంగిస్తారని పేర్కొన్నారు.భద్రకాళి బండ్ ప్రొమినాడ్ వద్ద రాకెట్ ప్రయోగాన్ని వీక్షించేందుకు సాయంత్రం 4 గంటల నుంచి విద్యార్థులు, శాస్త్ర విజ్ఞాన ఆసక్తి గల ప్రజలకు ఉచిత ప్రవేశం కల్పిస్తామని తెలిపారు. సమావేశంలో డీఈవో గిరిరాజు గౌడ్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, పోలీస్, మున్సిపల్ , ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ అందజేత



మహాదేవపూర్ ఫిబ్రవరి 26 మేజర్ సూర్య: మహాదేవపూర్ మండలం లోని రాపెల్లి కోట గ్రామానికి మంజూరైనా ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలను గ్రామ సర్పంచ్ కళ్ళ రాజయ్య లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదల సొంతింటి కల నెరవేరుతుందని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం తర్వాత గదిన పూర్తి చేయాలని లభిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రసాద్, ఇందిరమ్మ కమిటి అధ్యక్షుడు కాటివేని రాజయ్య, కమిటి సభ్యులు బట్టి దేవక్క, మోతే రాజయ్య, ప్రచార కమిటి చైర్మన్ మోతే చంద్రయ్య, వార్డు సభ్యులు, అట్టేం రాజు, దేవ్వక్క, గురజాల బాల కృష్ణా, బట్టి శ్రీశైలం, కండెల రాజబాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు కాత్రేవుల నవీన్, దేనవేన వెంకటస్వామి ,మరియు కాంగ్రెస్ గ్రామ కమిటి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన సర్పంచుల శిక్షణ కార్యక్రమం





కన్నాయిగూడెం, ఫిబ్రవరి 26(మేజర్ న్యూస్ సూర్య ) ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో నూతనంగా ఎన్నికైన 11గ్రామపంచాయతీల సర్పంచుల శిక్షణ కార్యక్రమం గురువారం రోజున ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంత్రి సీతక్క హాజరైనారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లోకి సర్పంచులు ఉత్సాహంగా, క్రమశిక్షణతో బాధ్యతలు నిర్వహించాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేలా కృషి చేయాలనీ అన్నారు. పార్టీలకు అతీతంగా అవినీతి రహిత పాలనను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 11గ్రామపంచాయతీ సర్పంచులు పాల్గొన్నారు.



## మానుకోట నూతన కలెక్టర్ గా స్నేహ శబరిష్



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 26మేజర్ న్యూస్): మానుకోట నూతన కలెక్టర్ గా స్నేహ శబరిష్ బాధ్యతలు స్వీకరించ నున్నార. ప్రస్తుతం జిల్లా కలెక్టర్ పని చేస్తున్న అద్వైత్ కుమార్ సింగ్ బదిలీ కాగా అయన స్థానంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న స్నేహ శబరీష్ బాధ్యత లు స్వీకరిస్తున్నారు.తన భర్త డాక్టర్ శభరీష్ ఐపిఎస్ ఎంతో నిబద్దత గల అధికారో జిల్లా కలెక్టర్ గా రానున్న స్నేహ శభరీష్ సైతం ప్రజా ప్రయోజనాలకోసం అధికారులను ఊరుకులు పరుగులు పెట్టించే కలెక్టర్ గా ప్రసిద్ధి.విశేషం ఏమిటంటే ఇక్కడ ఎస్పీగా పనిచేస్తున్న డాక్టర్ శభరీష్ భార్య కలెక్టర్ స్నేహ ఇద్దరి చేతుల్లో మహబూబాబాద్ జిల్లా ప్రధాన యంత్రాంగం ఎలాంటి నూతన ఒరవడికి నాంది అవుతుందో చూడాలి మరి.

# నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలి

### బ్యాంకులకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను అధిగమించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి

ములుగు, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 26 (మేజర్ న్యూస్): బ్యాంకులకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను అధిగమించాలని జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో బ్యాంకర్ల జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు ప్రాధాన్యత కల్పిస్తూ బ్యాంకర్లు ముందుకు సాగాలన్నారు. గ్రామాలలోని నిరుపేద కుటుంబాలకు బ్యాంకుల ద్వారా రుణాలు పొంది ఆర్థికంగా అభివృద్ధి ఎదుగుదలకు గాను సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని బ్యాంకర్లకు సూచి ంచారు. నూతనంగా ఏర్పడే మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణా లను అందించడానికి వారికి నూతన ఖాతాలను తెరిపించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 60 సంవత్సరాలు నిండిన మహిళ వయోవృద్ధులతొ ఏర్పాటు చేస్తున్న సంఘాలకు నూతన ఖాతాలు అందించడం వారికి అనుగుణంగా రుణ సహాయాలు అందించడానికి బ్యాంకర్లు ముందుకు రావాలని కోరారు. నిరుద్యోగ యువత స్వయం ఉపాధి చిన్న తరహా పరిశ్రమలు స్థాపించడానికి ప్రభుత్వ పథకాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి నియమ నిబంధనల ప్రకారం రుణాలు అందించే విధంగా చూడాలని పేర్కొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్, లీడ్ బ్యాంకు మేనేజర్ జయప్రకాష్, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, ఆర్.బి.ఐ ఏజీఎం యశ్వంత్ సాయి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం కమలాకర్ లతో కలిసి 2026-27 ఆర్థిక సంవత్సర ప్రొటెక్షన్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ బుక్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కొమురయ్య, పరిశ్రమల శాఖ జీఎం సిద్ధార్థ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ధర్మ నాయక్, మత్స్య సంవర్ధక శాఖ సాల్మన్ రాజు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, అడిషనల్ డిఆర్డిఏ శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.






## మంత్రి సీతక్కకి కృతజ్ఞతలు తెలియజేసిన ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ

ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 26 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలో ములుగు జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ నాయకులు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్కని గురువారం క్యాంపు కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు రెండు కొత్త పథకాలను ప్రారంభించడానికి గత క్యాబినెట్లో తీసుకున్న నిర్ణయం పై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఉద్యోగి ప్రమాదవ శాత్తు మరణిస్తే 1.2 కోట్లు ప్రమాద బీమా పరిహారం అందుతుందని, సహజ మరణానికి 60 ఏళ్ల వరకు ఉద్యోగులకు 10 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ వర్తిస్తుంది అని అలాగే ఆరోగ్య భద్రతకు క్యాష్ లెస్ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ (ఉఏఖి) అమలు చేయాలని నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ చైర్మన్ మడుగూరి నాగేశ్వరరావు, ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్, ఆదివాసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మంకిడి రవి, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు జనగాం బాబురావు, సీపీఎస్ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుల్ల గట్టు సంజీవయ్య, టిటియు జిల్లా అధ్యక్షులు సర్వర్ అహ్మద్, టీపీటీఫ్ గౌరవాధ్యక్షులు హట్కర్ సమ్మయ్య , పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం నాయకులు బర్మావత్ శ్రీను, వీఆర్వో ల సంఘం నాయకులు సూరయ్య, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కలాలి మొగిలి, సీపీఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు మాలోత్ హీరూ, వివిధ సంఘాల సభ్యులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీమ్ లో పాఠశాలల ఎంపిక కోసం దరఖాస్తులు ఆహ్వానం

### జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె శ్రీనివాస్ రావు



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 26మేజర్ న్యూస్):2026-27 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవేలబుల్ స్కూల్స్ (రెసిడెన్షియల్ నాన్- రెసిడెన్షియల్) పథకం లో బాగంగా, ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేయడానికి జిల్లాలోని (ప్రైవేట్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె శ్రీనివాస్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆ పాఠశాల జిల్లా విద్యా అధికారి, పాఠశాల విద్యా డైరెక్టర్ ద్వారా గుర్తింపు పొంది ,దానికి మేనేజింగ్ కమిటీ ఉండాలని,గత ఐదు సంవత్సరాలలో పాఠశాలలో 7వ మరియ10వ తరగతి పరీక్షలలో 90శాతం కంటే ఎక్కువ ఉత్తీర్ణత ఉండాలని,ఈ పాఠశాల నివాస సౌకర్యాన్ని కలిగి ఆహారం, నివాసం, ఎస్సీలు మరియు ఎస్సీయేతరుల మధ్య వివక్షత లేకుండా ఎస్సీ విద్యార్థులకు భోజన మరియు వసతి సౌకర్యాలు ఉండాలని,విద్యా శాఖ ప్రకారం పాఠశాలలో తగినంత మంది అర్హత కలిగిన ఉపాధ్యాయులు కనీసం 50శాతం బోధనా సిబ్బంది 3 సంవత్సరాలకు పైగా సంస్థలో పనిచేస్తున్న శాశ్వత సిబ్బంది అయి ఉండాలని అన్నారు. ఈ పథకం కింద మునుపటి సంవత్సరాల్లో చేరిన ఎస్సీ విద్యార్థులలో కనీసం 50శాతం మంది 7, 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో మొదటి తరగతిలో ఉత్తీర్ణతులై ఉండాలని,ఇందుకుగాను, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రెసిడెన్షియల్ పథకం భాగంగా 5వ తరగతి విద్యార్థులకు ట్యూషన్, హాస్టల్ వసతి, భోజనం వసతితో పాటు రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు, మరియు నోట్ పుస్తకములకు గాను ప్రతి విద్యార్థికి రూ.42,000వేల చొప్పున చెల్లించడం జరుగుతుందని తెలిపారు.ఈ దరఖాస్తు ఫాంరాల కొరకు షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ మహబూబాబాద్ జిల్లా సమీకృత కార్యాలయం రెండవ అంతస్తు (రూమ్. నెం.ఖి-17) నందు 27-02-2026 నుండి ప్రతి పని దినములలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు దరఖాస్తు ఫారములు ఇవ్వబడును మరియు పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలు తేది: 25 సాయంత్రం 5.00 గంటల వరకు మాత్రమే ఈ కార్యాలయం నందు స్వీకరించబడునని కావున మహబూబాబాద్ జిల్లాలోని అర్హత కలిగిన స్కూల్ యాజమాన్యాలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి




## జిల్లా వ్యాప్తంగా అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## గోదావరి పుష్కరాల కు అన్ని ఏర్పాట్లు చేయాలి

## మంత్రి సీతక్క



తాడ్వాయి ఫిబ్రవరి 26మేజర్ న్యూస్ సూర్య : ఇందిరమ్మ ఇండ్లను పూర్తిచేసి లబ్ధిదారులకు అందించే విధంగా సిద్ధం చేయాలని, జిల్లాలో వివిధ శాఖల లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు. గురువారం ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా లతో కలిసి మేడారం లోని హరిత హోటల్ లో మేడారం మాస్టర్ ప్లాన్, జంపన్న వాగు అభివృద్ధి పనులు, ఇందిరమ్మ నిర్మాణం,గోదావరి పుష్కరాల నిర్వహణ, వేసవికాలంలో త్రాగునీటి సరఫరా,సెంట్రల్ లైటింగ్, ఎన్ఆర్ఈజీఎస్ పనులు, పలు అభివృద్ధి పనులపై జిల్లాస్థాయి అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలో వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసి లబ్దిదారులతో గృహ ప్రవేశాలు నిర్వహించాలని అన్నారు. పూర్తయిన ఇండ్లకు డబ్బులు చెల్లించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మేడారంలో మరిన్ని శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని, భక్తులకు ప్రశాంతమైన దర్శనం కల్పించే విధంగా గద్దెల చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని, ఆదివాసి పూజారులతో సమావేశాలు నిర్వహించి వారి సూచన సలహాలు మేరకు పటిష్టమైన మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని, మేడారం రహదారుల డివైడర్ మధ్య భాగంలో ప్లాంటేషన్ చేయాలని అన్నారు. అదేవిధంగా జంపన్న వాగులో నిరంతరం నీరు ప్రవహించేలా చూడడం కోసం జంపన్న వాగుపై చెక్ డ్యామ్ ల నిర్మాణం కోసం నిపుణులతో సర్వే నిర్వహించి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వేసవికాలంలో పెండింగ్ పనులు పూర్తి చేయడంలో అధికారులు నిమగ్నం కావాలని వాటికి సంబంధించిన ప్రతిపాదనలు పలు అంశాలు అన్ని సిద్ధం చేసుకోవాలని ఈ మూడు నెలలు వేసవి కాలంలో త్వరితగతిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ప్రభుత్వ నిధులను పకడ్బందీగా ప్రజల అభివృద్ధి కోసం వెచ్చించాలని, ములుగు జిల్లా కీర్తి ప్రతిష్టలను ప్రపంచ స్థాయిలో గుర్తింపు లభించే విధంగా అభివృద్ధి పరచాలని అన్నారు. వచ్చే ఏడాది 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని జిల్లాలోని ప్రధానమైన ఈ పుష్కర ఘాట్ ల వద్ద ప్రజల సౌకర్యార్థం పరిసరాల పరిశుభ్రతతో పాటు కనీస సదుపాయాలు భక్తులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. గోదావరి పుష్కరాలకు ఈ ఘాట్ వద్ద భక్తులు పుణ్య స్నానాలకు తరలివచ్చే అవకాశాలు ఉన్నందున ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వాహనాల పార్కింగ్, మరుగుదొడ్లు, తాత్కాలిక గదులు, షామియానాలు వంటివి పక్కాగా అందుబాటులో ఉండాలన్నారు. భక్తులకు పూర్తి స్థాయిలో పటిష్ట భద్రత కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పుష్కర ఘాట్ వద్ద మెట్లు, ఘాట్ వంటి వాటికి అవసరమైన మేర మరమ్మతులు చేయించాలని అన్నారు. ఘాట్ వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని, హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని, రహదారికి మరమ్మతులు జరిపించాలని మంత్రి ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం జిల్లాలో నాలుగు పుష్కర ఘాట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు పకడ్బందీ ప్రణాళికలతో ప్రతి ఒక్కరికి త్రాగునీరు అందించే విధంగా చూడాలని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ లో కూలీల సంఖ్య పెరిగే విధంగా చూడాలని ఈ పథకం ద్వారా గ్రామానికి అవసరం అయ్యే పనులను ఎంపిక చేయాలన్నారు. అనంతరం ఏటూరు నాగారం ప్రాజెక్ట్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్న చిత్ర మిశ్రా ను రాష్ట్ర ప్రభుత్వం కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా ప్రమోట్ చేస్తూ బదిలీ ఉత్తర్వులు వచ్చిన సందర్భంగా మంత్రి సీతక్క ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఎండోమెంట్ అడిషనల్ కమిషనర్ సునీత, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, ఆర్డీఓ వెంకటేష్, జాతర చైర్ పర్సన్ ఇరుప సుకన్య సునీల్ దొర,సర్పంచ్ పీరిల భారతి వెంకన్న సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.



## వనదేవతలను దర్శించుకున్న మంత్రి సీతక్క



తాడ్వాయి ఫిబ్రవరి 26మేజర్ న్యూస్ సూర్య : మేడారంలో సమ్మక్క సారలమ్మ వన దేవ తలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క దర్శించుకున్నారు. ముం దు గా వారికి పూజారులు డోలు సన్నాయి వాయిద్యాలతో ఘనం గా స్వాగతం పలికారు. అనంతరం ఆమె సమ్మక్క సారలమ్మ గోవిందరాజు, పగిడిద్దరాజు పూలు పండ్లు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఎండోమెంట్ అడిషనల్ కమిషనర్ సునీత, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, ట్రస్ట్ బోర్డు చైర్పర్సన్ ఇర్ప సుకన్య సునీల్ దొర, మేడారం సర్పంచ్ పిరీల భారతి వెంకన్న,మండల పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరాలి

## ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

## గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ

## విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం



భూపాలపల్లి సూర్యప్రతినిధి ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్:విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆశ్రమ పాఠశాలలో మధ్యాహ్న భోజనంపై సమగ్ర తనిఖీ చేశారు ఆశ్రమ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. వంటగది పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ విధానం, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే అంశాలను తనిఖీ చేశారు.విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించి, అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం బాగుందని, ప్రతి రోజు ఇదే విధంగా నాణ్యత పాటించాలని వంట సిబ్బందిని అభినందించారు.విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పోషకాహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు .ఆహార పదార్థాలు తాజావిగా ఉండేలా చూసుకోవాలని, గడువు ముగిసిన పదార్థాలను వినియోగించరాదని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పోషకాహారం అందించడంతో పాటు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తరచుగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు.వసతి గృహాల్లో భద్రతా చర్యలు బలోపేతం చేయడం జరుగుతుందని విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేలా సమతుల ఆహారం అందించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యతో పాటు ఆరోగ్యం, క్రీడలు కూడా ముఖ్యమని పేర్కొన్నారు. మంచి అలవాట్లు అలవరచుకుని భవిష్య త్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.వసతి గృహాల సౌకర్యాలపై ప్రత్యేక అధికారులు తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. హాస్టల్ పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ భద్రతా చర్యలపై దృష్టి సారించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రహరీ గోడపై ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, పాఠశాల ప్రిన్సిపాల్ జీవరత్నం, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.





# కుల దురంకార అంతకులను కఠినంగా శిక్షించాలి

### ఐద్వా, కెవిపిఎస్, డిమాండ్

గోవిందరావుపేట, ఫిబ్రవరి 26 (మేజర్ న్యూస్ సూర్య): నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరలో రెండు నెలల పసికందును హత్య చేసిన అంతకులను కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా అధ్యక్షుడు అంబాల మురళి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి గొంది దేవేంద్రలు డిమాండ్ చేశారు. గురువారం కెవిపిఎస్, ఐద్వా ఆధ్వర్యంలో పసర చౌరస్తాలో పసిపాప హంతకులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ జాతీయ రహదారి పై మానవహారం నిర్వహించారు. అనంతరం అంబాల మురళి, దేవేంద్ర మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం కుమ్మెర గ్రామంలో రజకులు గుడిలోకి వెళ్లడం కోసం ప్రయత్నించగా అడ్డగించి వారిపై దౌర్జన్యం చేసిన శ్రీనివాసరెడ్డి, తుకారాం రెడ్డి లను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా రెండు నెలల పసిపాపని కాల్తో తన్ని హత్యకు






పాల్పడడాన్ని తీవ్రంగా ఖండించారు. వారిపై హత్య నేరం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.కులం పేరుతో దూషించడం హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. వారిని అరెస్టు చేయాల్సిన పోలీసు అధికారులు అగ్రవర్ణాలకు కొమ్ముకాస్తూ అధికార దురహంకారంతో చట్టాన్ని పక్కదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. పోలీసులు ప్రభుత్వం వెంటనే స్పందించి దోషులను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని లేనట్లయితే తమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహి స్తామని మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ అంశంపై ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల నాయకురాలు కందుల రాజేశ్వరి, శ్రీరామోజు సువర్ణ, మంచాల కవిత, జిమ్మా వరలక్ష్మి, సమ్మక్క, కౌసల్య సంకినేని రాజేశ్వరి, సుగుణమ్మ, మచ్చ సువర్ణ, లోలగొట్టు రజిత, కమల, సమ్మక్క, నాగేశ్వరమ్మ, చేరాలు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములను లావని పట్టా భూములను

### పట్టా భూములుగా మార్చాలని తాసిల్దార్ కు వినతిపత్రం

### బీజేపీ మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్

మహా ముత్తారం ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ సూర్య: మహాముతారం మండలంలో అనేక గిరిజన పేద రైతు కుటుంబాలు సంవత్సరాలుగా పోడు భూములను సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నప్పటికీ, పేద ప్రజలకు ఇప్పటివరకు హక్కు పట్టాలు మంజూరు కాలేదని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు శ్రీ మెడిపల్లి పూర్ణచందర్ తెలిపారు.విషయంపై మండల తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. పోడు భూములను సాగు చేస్తున్న అర్హులైన గిరిజనులు మరియు పేద రైతులకు తక్షణమే పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పట్టాలు లేకపోవడం వల్ల రైతులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి, అర్హులైన ప్రతి కుటుంబానికి పోడు పట్టాలు ఇచ్చి వారి భూమి హక్కులను రక్షించాలని కోరారు.మహాముతారం మండల ప్రజల తరపున డిమాండ్ను చేశారు.



ప్రభుత్వం వెంటనే తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# గ్రామైక్య మహిళా సంఘాల భవనాలకు భూమి పూజ

జఫర్ ఘడ్, ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని తిడుగు, రఘునాథ్ పల్లి గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న గ్రామైక్య మహిళా సంఘాల భవన నిర్మాణాలకు ఆయా గ్రామ సర్పంచులు గోపు సోమయ్య, ఎడ్ల వెంకటయ్య భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ భవనం ద్వారా గ్రామంలోని మహిళలు ఒకే చోట చేరి తమ సమస్యలను చర్చించుకుని పరిష్కారం పొందేందుకు వేదికగా మారుతుందని తెలిపారు. అలాగే గ్రామ అభివృద్ధికి కూడా ఈ భవనం పలు విధాలుగా ఉపయోగపడుతుందని





చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మనోహర్ , మాజీ సర్పంచులు తీగల భాష, చందా భాస్కర్, కడారి శంకర్ ,కొప్పుల లింగన్న, వార్డు సభ్యులు వాసం మల్లికాంబ సోమయ్య, మాదారపు విజయ యాకయ్య, చందా రాజు, మాదారపు పూల, కత్తుల ఐలయ్య, కడారి రాజు, మాదారపు , రఘునాథ్ పల్లి ఉపసర్పంచ్ మర్రి సుధీర్ రెడ్డి, వార్డు సభ్యులు రెడ్డి మల్ల జ్యోతి , ఎడ్ల గణేష్ , టేకుమట్ల రాముడు , తాటికాయల దివ్య , ఎడ్ల రామచందర్ , నూతన గంటి ఎల్లమ్మ , భోగం అరుణ , బొమ్మనేని రాజిరెడ్డి , అన్నెపు సంధ్యారాణి , అలాగే మహిళా సంఘాలు వివో ఏ గోపు అరుణ, సి ఎ అధికారులు తదిదారులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన కటకం అశోక్

మహాదేవపూర్,ఫిబ్రవరి 26.మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని బేగులూరు గ్రామానికి చెందిన ములుకల సత్యక్క – ఓదెలు యాదవ్ దంపతుల కుమార్తె సరిత –తిరుపతి యాదవ్ ల వివాహా వేడులల్లో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కటకం అశోక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించారు . ఈ కార్యక్రమంలో బేగుళూర్ గ్రామ సర్పంచ్ ఆకుల రాజయ్య, ఉపసర్పంచ్ సదానంద చారి, ఓబీసీ మండల అధ్యక్షులు పొలు మొండయ్య, బుర్రి శివరాజ్, పోచమల్లు , దేవేందర్ రెడ్డి, దోమల రాజేష్ , మల్లగౌడ్, పంతంగి రాము , మాజీ ఉపసర్పంచ్ మోతే సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



జఫర్ ఘడ్, ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని సాగరం, తిడుగు గ్రామాలలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందికి , వికలాంగులకు ఆయా గ్రామాల సర్పంచ్ ల చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు గోపు సోమయ్య, తాటికాయల మమత మాట్లాడుతూ లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు మరువలేని అన్నారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పూర్ణచందర్ మాట్లాడుతూ సమాజంలో లైన్స్ క్లబ్ ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టి మునుముందు ముందుకు వెళ్లాలని అన్నారు నూతనంగా ఏర్పడిన జఫర్గడ్ లయన్స్ క్లబ్ అనాతి కాలంలోనే మండలంలోని అన్ని గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు కార్యక్రమంలోలయన్స్ క్లబ్ సెక్రటరీ యుగంధర్, క్లబ్ సభ్యులు రేవూరి రమేష్ మాద శ్రీధర్ లు శ్రవణ్ కుమార్ సోమేశ్వర్ ఉపసర్పంచులు వార్డ్ మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆరోగ్య లక్ష్మిపై అవగాహన



మహా ముత్తారం ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో గురువారం మహా ముత్తారం నాలుగోవ అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి కమిటీ తల్లులకు సూపర్వైజర్ నిహారిక ఆధ్వర్యంలో ఆరోగ్యలక్ష్మి పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహా ముత్తారం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గ్రామ సర్పంచ్ కొండ గొర్ల బాపు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు ఆయనకు ఘనంగా సత్కరించారు . సర్పంచ్ కొండ గొర్ల బాపు మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని గర్భిణీలు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## ఆర్యభట్ట కాన్సెప్ట్ స్కూల్ హాస్టల్

# విద్యార్థి పై హత్యాయత్నం

**ఫిబ్రవరి 24అర్థ రాత్రి ఘాతుకం**

**తల్లిదండ్రులు ప్రశ్నిస్తే సమాధానం చెప్పని యాజమాన్యం**

**ఈ ఘటనపై పోలీస్ స్టేషన్ కు వెళ్లొద్దని తల్లిదండ్రులను బెదిరించిన కరస్పాండెంట్**

**జిల్లా ఉన్నత అధికారులు స్పందించి ఆర్యభట్ట ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి స్కూలు మూత వేయాలని డిమాండ్**




తొర్రూర్ ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ పట్టణ కేంద్రంలో జిల్లా కేంద్రానికి వెళ్లే మెయిన్ రహదారి పక్కన ఉన్న ఆర్యభట్ట కాన్సెప్ట్ స్కూల్ లో ఫిబ్రవరి 24 అర్ధరాత్రి, స్కూల్ హాస్టల్ లో ఉంటున్న విద్యార్థి, దారావత్ హర్షవర్ధన్, టీక్యా తండా, పెద్ద వంగర మండలం కు చెందిన ఐదో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థి గత మూడు సంవత్సరాలుగా ఆర్యభట్ట స్కూల్లో చదువుతున్నాడు మంగళవారం అర్ధరాత్రి విద్యార్థిని కళ్లకు గంతలు కట్టి నోటిలో గుడ్డలు పెట్టి మెడకు, టవాల్ తో ఉరివేసారని, విద్యార్థి తల్లి అనిత తండ్రి సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తోటి విద్యార్థులతో వారికి తెలిసిన వెంటనే పాఠశాల కరస్పాండెంట్ మధుకర్ రెడ్డిని నిలదీసి అడిగామని సమాధానం చెప్పకుండా, మమ్ములను పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయవద్దని , బెదిరించాడని ఆందోళన వ్యక్తం చేశారు, నా పిల్లవాడిని చంపడానికి ప్రయత్నం , ఎవరు చేశారని కరస్పాండెంట్, ను నిలదీస్తే సమాధానం చెప్పకుండా, వెళ్ళిపోయాడని, తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. కావున దీనంతటికీ ఆర్యభట్ట స్కూల్ కరస్పాండ్ కారణమని తల్లిదండ్రులు ఆరోపించారు. జిల్లా కలెక్టర్ ఎస్పీ విద్యాశాఖ అధికారి, తక్షణమే స్పందించి నా కుమారుడైన హర్షవర్ధన్ చంపుటకు ప్రయత్నించిన, ఆర్యభట్ట పాఠశాల కరస్పాండెంట్ పై న్యాయ విచారణ చేపట్టి, వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి, మాకు న్యాయం చేయాలని బాధిత తల్లిదండ్రులు పేర్కొన్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో తల్లిదండ్రులు ఆర్యభట్ట స్కూల్ యాజమాన్యంపై ఫిర్యాదు చేశారు.





## సీఆర్పీఎఫ్ 81వ బెటాలియన్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ కార్యక్రమం



కన్నాయిగూడెం, ఫిబ్రవరి 26(మేజర్ న్యూస్ సూర్య ): స్థానిక గ్రామస్తులతో నమ్మకం మరియు సహకారాన్ని బలోపేతం చేయడం మరియు వారి ముఖ్యమైన అవసరాలను తీర్చడమే సివిక్ యాక్షన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని సీఆర్పీఎఫ్ 81 వ బెటాలియన్ కమాండెంట్ ముఖేష్ కుమార్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గొత్తికోయ గూడెంలకు చెందిన నిరుపేద ప్రజలకి అవసరమైన రేడియో సెట్స్ పంపిణీ చేశారు.వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పలు వ్యాధులకు సంబందించిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో 81 వ బెటాలియాన్ సెకండ్ ఇన్ కమాండ్ (21ఛి)ఎస్, ఎస్, చౌహాన్, ఎసిఎంఓ డి. ఎస్ మీనా, ఓసీ జి /81 ఇన్స్పెక్టర్ బల్వంత్ సింగ్, కన్నాయిగూడెం స్టేషన్ సివిల్ ఎస్ఐ వెంకటేష్ మరియు సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.





## విద్యార్థులు ఆత్మవిశ్వాసం తో పరీక్షలు రాయాలి

**ఇంటర్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన సీఐ మల్లేష్**



చిట్యాల, ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్: ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని స్థానిక సీఐ దగ్గు మల్లేష్ యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను స్థానిక సీఐ మల్లేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ పరీక్షా హాల్లోనికి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు, మొబైల్ ఫోన్లు అనుమతిం చకూడదని ఇన్విజిలేటర్లకు సూచించారు. పరీక్షల కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున, పరిసర ప్రాంతాల్లో ఎవరూ గుమిగూడకుండా చూడాలని అన్నారు. విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని కోరారు. పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సీఐ వెంట ఎస్సై శ్రావణ్ కుమార్, కళాశాల పరీక్షల విభాగం సూపరింటెండెంట్ తోట సురేష్, మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ మేకల రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



మహాదేవపూర్ ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల కేంద్రం లోని నిరుపేద కుటుంబానికి చెందిన ఆరిందల సాయి ఇటీవల మృతిచెందగా ఆయన దశదిన కర్మ సందర్భంగా వారి కుటుంబానికి 2000సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల మిత్రబృందం ,రచ్చ టీం సభ్యులు నగతు సహాయం తో పాటు రైస్ బ్యాగ్ అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు చీర్లవంచ చంద్రశేఖర్, ఐలి సాంబమూర్తి, కొంతం సంపత్.తడుకల శ్రీను, కడార్ల శంకర్,ఓదెల సురేష్, అడపా లక్ష్మీనారాయణ, దొడ్డిపట్ల చంద్రశేఖర్, జాగరి రాజయ్య, ఆకుల రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

# పగిడిద్ద రాజు జాతర పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి సీతక్క



తాడ్వాయి ఫిబ్రవరి 26మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మేడారం హరిత హోటల్ వద్ద భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,గుండాల మండలం యాపలగడ్డ గ్రామంలో అరెం వంశస్థుల పగిడిద్ద రాజు ఇలవేల్పు జాతర పోస్టర్ ను గురువారం రాష్ట్ర మంత్రి సీతక్క చేతుల మీదుగా ఆవిష్కరించారు.మార్చి 4 ,5 ,6 ,7 వ తేదీలలో జరుగు జాతరను భక్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మేడారం జాతర ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఇర్ప సుకన్య - సునిల్ దొర ,సమ్మక్క సారలమ్మ పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు,మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్ ,సారలమ్మ ప్రధాన పూజారి కాక వెంకటేశ్వర్లు, సమ్మక్క పూజారి సిద్దబోయిన రానా రమేష్ ,మేడారం సర్పంచ్ పీరీల భారతి - వెంకన్న, ఆదివాసి తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్,కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



గణపురం రూరల్, ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ సూర్య: పరశురాంపల్లి గ్రామానికి చెందిన ఎర్రం శ్రీను వసంత దంపతుల కుమార్తె ఎర్రం ప్రవళిక వివాహ వేడుకలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహ రావు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి పరశురాంపల్లి గ్రామ సర్పంచ్ ఉడుత సాంబయ్య యాదవ్ చెన్నబోయిన రాజు, చెన్నబోయిన దేవేందర్, ఇట్టవేని బాలరాజు, అనుమండ్ల మోహన్ రెడ్డి, కనుకుంట్ల రాకేష్, కుక్కముడి శంకర్, బండి రందీప్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న నాయకులు




గణపురం రూరల్, ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ సూర్య: పరశురాంపల్లి గ్రామానికి చెందిన ఎర్రం శ్రీనివాస్ వసంత దంపతుల కుమార్తె ప్రవళిక, మనోహర్ వివాహ మహోత్సవం లో గ్రామ ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ దూడ అశోక్, ఎర్రం మల్లేష్, కేంటె ఫణీందర్, కనుకంట్ల స్వామి, కనుకంట్ల చిన్న స్వామి, మాల రాజయ్య, ఉడుత గణేష్, చెరుకు భాస్కర్, మాజీ సర్పంచ్ చెరుకు కోమరస్వామి, అజింరాజ్, దాసరి కుమారస్వామి, విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## బాధితునికి శ్రీనివాస్ రెడ్డి పరామర్శ



రాయపర్తి ఫిబ్రవరి26(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పోగులకొండ వేణు ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను గురువారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు,లేతాకుల రంగా రెడ్డి మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్,సంకినేని ఎల్లస్వామి, ఎండీ అక్బర్, ఎనగందుల యాదగిరి, బల్లెం యాదగిరి, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, చందు లక్ష్మన్, ఐత జంపి, ఉబ్బని కిషోర్, మహేందర్, ఐత సతీష్ తదితరులు పాల్గొన్నారు.


## జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి




మహాదేవపూర్ ఫిబ్రవరి 26,మేజర్ న్యూస్ సూర్య: సివి రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ చేసిన తర్వాత ఫిబ్రవరి 28 ప్రతి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కాటారం డివిజన్ లోని సైన్సు ఉపాధ్యాయుల శిక్షణ సమావేశంలో తీర్మానించినట్లు రిసోర్స్ పర్సన్ బి.ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మహాదేవపూర్ మండల కేంద్రంలోని కాంప్లెక్స్ ట్రైనింగ్ కార్యక్రమం లో తీర్మానించినట్లు అయిన తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా పలు కీలక అంశాల పట్ల విస్తృత అవగాహన కల్పించిన రిసోర్స్ పర్సన్ లు ప్రభాకర్ రెడ్డి, సంగోతు సతీష్, కుర్రి శ్రీనివాస్ లను బయాలజీ ఉపాధ్యాయులందరూ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బయాలజీ ఉపాధ్యాయులు సమ్మయ్య, తిరుపతి రెడ్డి, సతీష్ రెడ్డి, రవీందర్, దారం వెంకటేశ్వర్లు, దయానంద స్వామి, భాస్కర్, జయరాజు, మేరీభాయి, సంధ్య, సువర్ణ, శ్రీకాంత్,శ్యాంకుమార్, శ్రీనివాస్, గోపినాయక్, రాజు, శివజ్యోతి పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

రాయపర్తి ఫిబ్రవరి26(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని మహబూబ్ నగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు లక్కం కుమార్ కూతురు హారిక - హరీష్, మైలారం గ్రామానికి చెందిన తాళ్ళ నర్సింహ రెడ్డి కుమారుడు అశోక్ రెడ్డి - సుష్మిత, శివరామపురం గ్రామానికి చెందిన గుండా సుధాకర్ కూతురు సుప్రియ-విష్ణు కుమార్ ల వివాహ వేడుకలలో గురువారం బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపల్లి సంతోష్ గౌడ్,లేతాకుల రంగా రెడ్డి, బొమ్మరబోయిన మహేష్, చెడుపాక కుమార్, గజవెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, ఐత రాజు తదితరులు పాల్గొన్నారు.



# కోటి మంది మహిళలను కోటీశ్వరుడు చేయడమే ప్రభుత్వ లక్ష్యం



### తాడ్వాయి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా గొంది సరిత నియామకం

### జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దల నాగమణి

తాడ్వాయి ఫిబ్రవరి 26మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మేడారంలో హరిత హోటల్ లో మండల మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా గొంది సరిత ను నియమిస్తూ నియామక పత్రం అందజేసిన జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దల నాగమణి అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు ఉచిత ఆర్టీసీ బస్ సౌకర్యంతో పాటుగా, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చెయ్యడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను గడప గడపకు తీసుకెళ్ళి ప్రజలకు వివరించాలని సూచించారు. అలాగే రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ సభ్యులు ప్రత్యేక కృషి చెయ్యాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంగోతు సుగుణ,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఇర్ప సుకన్య-సునీల్,ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు (4 వార్డ్ కౌన్సిలర్ ) గుంటోజు పావని, ఏటూరు నాగారం బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గీకురు భాగ్య, మంగపేట మండల మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చింత చంద్రావతి,మల్లూరు లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం డైరెక్టర్ పాయం అనిత, కొత్తగూడెం మాజీ జెడ్పీటీసీ పుష్పలత, మేడారం సర్పంచ్ పీరీల భారతి-వెంకన్న, ఉరట్టం ఉప సర్పంచ్ కాక రంజిత్ , సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చర్ప రవీందర్, సోషల్ మీడియా తాడ్వాయి మండల ఇంచార్జీ గజ్జల రాజశేఖర్, యువజన నాయకులు చర్ప వీరమోహన్ రావు,మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే జనరల్ మేనేజర్ ను కలిసిన రైల్వే మెగా సాధన కమిటీ

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 26మేజర్ న్యూస్):సికింద్రాబాద్ రైల్వే నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీనివాస్ మల్లాడి ని మహబూబాబాద్ రైల్వేమెగా ఫ్రెయిట్ మైంటెనెయన్స్ డిపో సాధన కమిటి బాధ్యులు గురువారం కలిశారు .మహబూబాబాద్ లోనే డిపో ఏర్పాటు చేయాలని కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన రైల్వేబోర్డు ఆమోదానికి పంపనున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మెగాడిపో ఏర్పాటుకు సంబంధించి ఉచితంగానే స్థలం ఇస్తున్నట్లు ప్రతిపాదనలు అందాయని అన్నారు.జిల్లాలో అధికంగా గిరిజన జనాభా కలిగి, ఎటువంటి ఉపాధి లేని యువత, నిరుద్యోగుల సంఖ్య కూడా ఎక్కువగా ఉందని జనరల్ మేనేజర్ కి సాధన కమిటీ బాధ్యులు వివరించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీపార్లమెంట్ సభ్యులు ప్రొఫెసర్ అజ్మీరా సీతారాంనాయక్, డిపో సాధన కమిటీ బాధ్యులు డాక్టర్ డోలి సత్యనారాయణ, మైస శ్రీనివాసులు, బిజేపి మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు వల్లబు వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ఫరీద్, రజక సంఘం నాయకులు దుగ్గి గోపాల్, టిపిజేఏసి నాయకులు బుర్ర గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్తిస్థాయిలో పంట నష్టం సర్వేకు ఆదేశం

### కొత్తగూడ మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ కుమార్

కొత్తగూడ ఫిబ్రవరి 26 (మేజర్ న్యూస్( సూర్య): కొత్తగూడ మండలంలో బుధవారం (ఫిబ్రవరి 25) రోజున కురిసిన భారీ వర్షం, ఈదురు గాలులు రైతులకు కన్నీరు మిగిల్చాయి. చేతికొచ్చే దశలో ఉన్న మొక్కజొన్న పంట నేలమట్టం కావడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.క్షేత్రస్థాయిలో పంట పరిశీలన.మండలంలోని పలు గ్రామాల్లో వర్షం దాటికి పడిపోయిన పంటలను వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ కుమార్ గురువారం రోజున





పరిశీలించారు.ప్రధానంగా రౌతుగూడెం,కొత్తపల్లి,గుంజేడు,ఓటాయి, ఇతర గ్రామాల్లో దెబ్బతిన్న పంట పొలాలను జక్కుల ఉదయ్ సందర్శించి నష్టం వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో నష్టం వివరాలనువెల్లడించారు.మొత్తం రెవెన్యూ గ్రామాలు 26,బాధిత రైతుల సంఖ్య 776,నష్టపోయిన విస్తీర్ణం సుమారు 1430 ఎకరాలు. మండల వ్యాప్తంగా జరిగిన పంట నష్టంపై ప్రాథమిక నివేదికను రూపొందించి ఉన్నతాధికారులకు పంపించాం. ప్రకృతి వైపరీత్యం వల్ల రైతులు భారీగా నష్టపోయారని జక్కుల ఉదయ్ కుమార్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, ఆయా గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి సర్వే నిర్వహించనున్నట్లు ఏఓ తెలిపారు. ప్రతి రైతుకు జరిగిన నష్టాన్ని నమోదు చేసి, ప్రభుత్వానికి నివేదిస్తామని, బాధిత రైతులు ధైర్యంగా ఉండాలని ఆయన కోరారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10 వేల వేతనం ఇవ్వాలి

## - సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు




కేసముద్రం,ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలోని వెంకటగిరి, కాట్రపల్లి ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన అనంతరం సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నెలకు పదివేల రూపాయలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇచ్చిన హామీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో డ్రాప్ అవుట్ తగ్గించడంలో మధ్యాహ్న భోజన పథకం పేద మధ్యతరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని డ్రాప్ అవుట్ లు తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించడం బాధా కరమని అన్నారు. ఇప్పటికీ చాలా పాఠశాలల్లో వంటగదులు లేక చెట్ల కిందనే వంటలు వండడం వల్ల అన్నం ఉడికి ఉడకక కొన్నిచోట్ల విద్యార్థిని విద్యార్థులు అన్నం తినలేని సందర్భాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. పాఠశాలల్లో మెనూ ప్రకారంగా వారానికి మూడుసార్లు ఎగ్స్ ఇవ్వాలని ఉందని, ప్రస్తుతం కోడి గుడ్డు ధర రూ.8 ఉండగా ప్రభుత్వ మాత్రం ఆరు రూపాయలు మాత్రమే చెల్లిస్తుందని దీనివల్ల ఒక్కోక్క కోడిగుడ్డు కు రెండు రూపాయల చొప్పున అదనంగా చెల్లించడం వల్ల మధ్యాహ్న భోజన కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న నెలకు రూ. 3 వేల రూపాయల వేతనం పూర్తిగా పడటం లేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారంగా మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని వంట గ్యాస్, కోడిగుడ్లు ప్రభుత్వమే సప్లై చేయాలని వంట గదులు లేని చోట వంట గదులు నిర్మించాలని పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శీలం ఈశ్వరమ్మ ,మునిగే సావిత్ర,గడ్డం కోమల పాల్గొన్నారు.

# చిన్ననాటి మిత్రుడికి ఆర్థిక సహాయం

### - 1994-1995 ఎస్ఎస్సి బ్యాచ్



ఖానాపూరం ఫిబ్రవరి 26,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూరం మండలం అశోక్ నగర్ గ్రామంలోని చిరకాల చిన్ననాటి బాలమిత్రుడు జనగాం రమేష్ మిత్ర బృందం 1994 - 1995లో టెన్త్ క్లాస్ జెడ్పిఎస్ఎస్ ఎస్ఎస్సి బ్యాచ్ అశోక్ నగర్ లో 10సంవత్సరాలు పూర్తి చేసుకుని నేటికీ31 సంవత్సరాలు కావస్తున్న మొత్తం 41 సంవత్సరాలు కలిసిమెలిసి ఉన్న బాల్య మిత్రులు అందరూ కలిసి తమ వంతు చిన్న నాటి మిత్రునిడు (రమేష్) వాళ్ళ అమ్మ జనగం లక్ష్మి అనారోగ్యంతో చనిపోగా వారి యొక్క కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని మిత్ర బృందం అందరూ కలిసి 31 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అలాగే వారి కుటుంబం సభ్యులకు పరపర్శించడం జరిగింది. మా మిత్ర బృందం తరపున తల్లి లక్ష్మి ఆత్మకు శాంతి చేకూరాలని వారి యొక్క కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తూ ఆర్థికంగా సహాయ సహకారాలు అందించడంలో భాగంగా మాకు సహాయం చేసిన మా మిత్రుల అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మద్దిఅశోక్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్ది అశోక్, కుదురుపాక అశోక్, గాదరి ఉపేందర్ ,ఎర్రోజు శ్రీను, కర్ల రాము,సోమ వెంకటేశ్వర్లు, కత్తి యాగేశ్వర్, బద్దెపురి ఐలయ్య గుండం మోహన్ కృష్ణ ,దౌపటి యాకూబ్ ఫణిరామ్, చింతకింది శోభన్ బసనబోయిన మల్లేష్ ,ఆకారపు రమేష్ ,బుడిగ సుధాకర్, భాశెట్టి అశోక్ ,కర్ల రాజేందర్, కర్ల రాము ,కుమ్మరి రాజు, బసనబోయిన ఐలయ్య, ఎండి షబ్బీర్, కె. సతీష్ ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రులు పాల్గొన్నారు.

# ఆనేపురం గ్రామంలో విజయవంతమైన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం




మరిపెడ,ఫిబ్రవరి 26,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ ట్రైబల్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల (బాలుర),మరిపెడ ఆధ్వర్యంలో అనేపురం గ్రామంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఘనంగా ముగిసింది. ఈ శిబిరం ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా ఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధికారి నరసింహ గౌడ్, ఎన్ఎస్ఎస్ కాకతీయ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ఈసం నారాయణలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎస్-ఎస్ అనేది విద్యార్థుల్లో సేవాభావం,సామాజిక బాధ్యత,దేశభక్తిని పెంపొందించే గొప్ప వేదిక అని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నిర్వహిస్తున్న స్వచ్ఛత కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, ఆరోగ్య కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ కె. ఉమారాణి లు మాట్లాడుతూ,అనేపురం గ్రామంలో నిర్వహించిన ఈ ప్రత్యేక శిబిరం విద్యార్థులకు మాత్రమే కాక గ్రామ ప్రజలకు కూడా ఎంతో ఉపయోగకరంగా మారిందని అన్నారు.గ్రామ స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య అవగాహన వంటి అంశాలపై వాలంటీర్లు చేసిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.సమావేశం అనంతరం శిబిరంలో విశేష సేవలు అందించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విజయ శాంతి,అధ్యాపకులు సరిత, స్వప్నకుమారి,లక్ష్మి ప్రసన్న, శ్రీనివాస్,యాకుబ్, రత్నమాల,బాలుమహేంద్ర, దీపిక, సంతోష్, సెక్రటరీ గుగులోత్ రామోజీ,సర్పంచ్ వసుమతి యాకన్న,వార్డు సభ్యులు, హెడ్ మాస్టర్ నిజాం పాషా,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం..



కేసముద్రం,ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, కల్వల గ్రామంలోని శ్రీ నవ జ్యోతి పబ్లిక్ స్కూల్లో గురువారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠములు బోధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ పెరుమాండ్ల ఎల్లాగౌడ్, ప్రధానోపాధ్యాయురాలు పెరుమాండ్ల రేణుక మాట్లాడుతూ.. విద్యార్థులలో నిగూఢంగా ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడ తాయని అన్నారు.స్వయం పాలన దినోత్సవశీ కార్యక్రమంలో హెచ్ఎం గా అడ్డూరి విద్య శ్రీ, ఎంఈఓ గా బొడ్డు స్టాలిన్ ఉపాధ్యాయులుగా పోరండ్ల శ్రీ నక్షత్ర, అజ్మీర వర్షిత,పులిగిల్ల రిత్విక, పెద్దారపు రిషిక, గొట్టం శ్రీతన్,మురళి,ఆరెపు శివ తేజ్, సుతారి మేఘన, సుంకరి శ్రేయాస్, అటెండర్ గా వేముల శివ వ్యవహరించినట్లు పాఠశాల కరస్పాండెంట్ పెరుమాండ్ల ఎల్లా గౌడ్, ప్రధానోపాధ్యాయులు పెరుమాండ్ల రేణుక తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మండ అనూష, జంపాల ఈశ్వరి పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకం వెంటనే అమలు చేయాలి

## - తిరుమలగిరి మాజీ ఉపసర్పంచ్ మిరియాల కుమార్



ఆత్మకూరు ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్నటువంటి యువకులను నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తున్నారని రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని తిరుమలగిరి మాజీ ఉపసర్పంచ్ మిర్యాల కుమార్ డిమాండ్ చేశారు. గురువారం రోజున పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపు కోసం రాష్ట్రంలో ఉన్నటువంటి యువత నిరుద్యోగులు ప్రత్యక్షంగా పరోక్షంగా కార్యకర్త రూపంలో ఎంతో కృషిచేసి గెలిపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వారిపట్ల సవతి తల్లి ప్రేమ కూడా చూపలేకపోతుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల మూడు నెలలు కావస్తున్నా నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించకపోగా కనీసం రాజీవ్ యువ వికాస పథకం అయినా అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. యువత పట్ల నిరుద్యోగుల పట్ల గత ప్రభుత్వం వైఖరినే ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అవలంబిస్తుందని వాపోయారు.

# ఆర్థిక క్రమశిక్షణ ఉన్నతికి నిచ్చెన

## - ఆర్థిక అక్షరాస్యత జిల్లా కోఆర్డినేటర్ ప్రేమ్ కుమార్

## - ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్ రెడ్డి




దంతాలపల్లి, ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ (సూర్య):దంతాలపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్ రెడ్డి అధ్యక్షతన గురువారం ఆర్థిక అక్షరాస్యత పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.కార్యక్రమానికి ఆర్థిక అక్షరాస్యత వరంగల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ప్రేమ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు బాల్య దశ నుండే ఆర్థిక విషయాలు పై అవగాహన నేర్చుకొని,ఆర్థిక క్రమ శిక్షణ కలిగి ఉండాలని సూచించారు.సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,మొబైల్ నెంబర్ కి వచ్చే ఓటీపీలను ఎవరికి చెప్పొద్దని,మొబైల్ ఫోన్లో జరిగే ఆర్థిక మోసాల గురించి అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్ రెడ్డి మాట్లాడుతూ బాల్యం దశ నుండే ఆర్థిక విషయాల పై క్రమశిక్షణ కలిగి ఉన్నట్లయితే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## - పరకాల నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్



ఆత్మకూరు ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరిచి తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారులు పరకాల నియోజకవర్గం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ని కలసి వినతి పత్రం అందజేశారు .తెలంగాణ రాష్ట్రం కోసం 2001 నుండి రాష్ట్రం ఏర్పడిన 2014 వరకు అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమకారులను గ్రామస్థాయి నుండి మండల, జిల్లా ,రాష్ట్రస్థాయిలలో పనిచేసిన ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలుపరిచి ఉద్యమకారులను ఆదుకోవాలని నియోజకవర్గ బాధ్యులు సందెల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఉద్యమకారులకు నెలకి 25వేల చొప్పున పింఛన్ ఇవ్వాలని ఇందిరమ్మ గృహం నిర్మించాలని ఉద్యమకారుల పిల్లల చదువులకు రాయితీ ఇవ్వాలని ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని అర్హత కలిగిన ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని తెలిపారు.రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గతంలో జరిగిన అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని ప్రభుత్వానికి సూచించారని ఆయన గుర్తు చేశారు అదేవిధంగా ప్రస్తుత పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కూడా తెలంగాణ ఉద్యమాలకు సత్వర న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల పట్ల సానుకూలంగా స్పందించారని గుర్తు చేశారని తెలిపారు ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి న్యాయం చేయాలని స్థానిక ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని ఉద్యమకారులకు హామీ ఇచ్చారనినియోజకవర్గం నాయకులు సందెల సునీల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఇర్సుసడ్ల సదానందం, గుర్రం రఘు, ఆత్మకూరు మండల అధ్యక్షులు ఎండి బాబు మియా సంగెం మండల అధ్యక్షుడు అధ్యక్షులు కౌడగాని శంకర్, గీసుకొండ మండల అధ్యక్షులు ఆడెపు రమేష్ , మాజీ కార్పొరేటర్ ల్యాదల్ల బాబు,తో పాటు నియోజకవర్గంలోని ఆరు మండలాల ఉద్యమకారులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా వదిలేసిన రోడ్డు మరియు సైడ్ డ్రైన్ నిర్మించాలని సిపిఐ ఆధ్వర్యంలో నిరసన

## - సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 33 వ వార్డు కౌన్సిలర్ బి అజయ్ సారధి రెడ్డి డిమాండ్

## - నూతనంగా 33వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన బి అజయ్ సారధి రెడ్డికి సాయిబాబా గుడి ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని 33 వార్డు మరియు 34 వార్డు పరిధిలోని మిత్తింటి ఉపేందర్ ఇంటి నుండి సాయిబాబా గుడి వరకు వెంటనే రోడ్డు వేయాలని సైడ్ కాలువ నిర్మించాలని నిరసన చేసి, ఆ ప్రాంతంలో సమస్యలను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 33 వ వార్డు కౌన్సిలర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ గత రెండేళ్లయిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన రోడ్డు మరియు సైడ్ డ్రైనేజీ నిర్మించలేదన్నారు గతంలో రెండేళ్లు వెరసి నాలుగు ఏళ్ల పాటు ఆ ప్రాంతంలోని ఇంటి యజమానులు ఇబ్బందులు పడుతున్నారన్నారు వెంటనే రోడ్డును సీసీ డ్రైనేజీలు నిర్మించాలన్నారు. నాలుగేళ్లుగా ఆ ప్రాంతంలో ప్రజలు రోడ్డు లేక సైడ్ కాలువ లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు ప్రధాన రోడ్డు లేకపోవడంతో వన్ సైడ్ ట్రాఫిక్ వెళ్లడం వలన రాకపోకలకు ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగి ప్రమాదాలు కూడా జరుగుతున్నాయన్నారు ఆ ప్రాంతంలోనే సాయిబాబా గుడి ఉన్నందున నిత్యం గుడికి వచ్చే భక్తులకు అసౌకర్యంగా ఉందన్నారు కావున వెంటనే రోడ్డు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా నూతనంగా 33 వ వార్డు నుండి ఎన్నికైన బి అజయ్ సారధి రెడ్డి గారిని సాయిబాబా గుడి ట్రస్టు బాధ్యులు ఘనంగా శాలువాలు కప్పి సాయిబాబా చిత్రపటం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ భాను లింగ్యానాయక్ పడిదల కవిత సాయి యూసుఫ్ మంద శంకర్ తండా శ్రీనాథ్ మరియు స్థానికులు మిత్తింటి ఉపేందర్ చిదిరాల గౌరీ శంకర్ రమణ మురళి తల్లాడ మోహన్ రావు స్థానికులు పాల్గొన్నారు



# కొత్తబజార్ కూరగాయల మార్కెట్ వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలి

## - సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి



మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కొత్త బజార్ కూరగాయల మార్కెట్ ను ప్రారంభించి ఇంకా తీర్పించకుండా చోద్యం చూస్తున్నారని వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కూరగాయల వ్యాపారస్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నేడు చైర్మన్ కమిషనర్ వైస్ చైర్మన్ లను సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి కోరారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని 33 18 25 వార్డుల్లో నెలకొన్న సమస్యలను గురువారం అజయ్ సారధి రెడ్డి దేశ పల్లి నవీన్ నర్రా సంధ్యా శ్రావణ్ లు చైర్మన్ కమిషనర్ వైస్ చైర్మన్ లతో చర్చించారు గతంలో 50 లక్షల తో వర్కులకు సంబంధించి వివరాలన్నీ తెలుపాలని వార్డుల్లో మౌలిక వసతుల కోసం సిసి రోడ్లు డ్రైనేజీల కోసం నిధులు వెచ్చించి అభివృద్ధి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ భానోతు లింగ్యానాయక్ మంద శంకర్ తండా శ్రీనాథ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# నగదు రహిత ఆరోగ్య పథకంలో ఉపాధ్యాయుల వాటా బేసిక్ పేలో 1.5 నుండి 0.5 శాతంకు తగ్గించాలి

## - టీపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్

## - ఆర్థికంగా నష్టపోతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు

## - టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి నన్నపురాజు నరసింహరాజు



కేసముద్రం,ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన నగదు రహిత ఆరోగ్య పథకం నిజంగా అభినందనీయం అయినప్పటికీ ఈ పథకం అమలుకై ఉద్యోగస్తుల జీతంలో మూల ధనం లో 1.5 శాతం ప్రతి నెల కోత విధించడం సమంజసం కాదని, ప్రభుత్వం తక్షణమే పునః సమీక్ష జరిపి నిమిత్తమాత్రంగా 0.5 శాతం ఉండేలా చర్య తీసుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయం లో టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ నెతృత్వంలో కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో,ప్రధాన కార్యదర్శి నన్నపురాజు నరసింహ రాజు నేతృత్వంలో అర్పణపల్లి పాఠశాలలో ఈ విషయమై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రభుత్వంలో భాగమేనని, వీరి సంక్షేమం చూడాల్సిన పూర్తి బాధ్యత ప్రభుత్వా నిదేనని,వీరికి వైద్యాన్ని ఉచితంగా అందించాల్సి ఉందని , కానీ ఉద్యోగుల నుండి ప్రతి నెల వారి వాటా రూపంలో అధికం గా జీతంలో కోత విధించడం అన్యాయమే నన్నారు. ఇది ప్రైవేటు హెల్త్ ఇన్సూరెన్స్ చేసినట్లుగానే ఉందని అభిప్రాయపడ్డారు.అంతే కాదు పెన్షన్ లేని ( సి పి ఎస్ ) ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ అనంతరం వారికి పెన్షన్ రానందున ఏ విధంగా ఈ నగదు రహిత వైద్యాన్ని అందిస్తారో స్పష్టత లేదన్నారు.వారి ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం ఏ విధంగా హామీ ఇస్తుంది? అని ఆయన ప్రశ్నించారు.ఇది కేవలం ఆర్థిక అంశం మాత్రమే కాదు ఉద్యోగుల భవిష్యత్తు భద్రత, కుటుంబాల సంక్షేమం కూడా ఇందులో భాగమేనని అన్నారు. అలాగే ఈ పథకాన్ని కస్తూరిబా, మోడల్ స్కూల్లో పనిచేసే ఉపాధ్యాయులకు వర్తింపచేయాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు వీసం నర్సయ్య, ఊట్కూరి ప్రణయ్ కుమార్, అప్పాల నాగరాజు, ఉపాధ్యా యులు భూక్య శ్రీను, విజయ్, సురేష్ కుమార్,రమాదేవి, సోమ శ్రీను పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల బాధ్యతే కీలకం

## - ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్





గూడూరు ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్( సూర్య) గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల బాధ్యత కీలకమని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు గురువారం రోజున మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల అధికారులతో సర్పంచుల సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 76 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు అనంతరం మండలంలోని 41 గ్రామపంచాయతీలలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల పూర్తి వివరాలను ఒక్కో గ్రామపంచాయతీ సర్పంచ్లు కార్యదర్శిలను పిలిచి అడిగి ఇందిరమ్మ ఇండ్ల పని ఈ నెలలోపు తప్పక పూర్తి చేయాలని వారికి సూచించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి కావాలంటే గ్రామ సర్పంచ్ ప్రతిరోజు గ్రామంలోని ప్రజల మధ్య ఉంటూ గ్రామ సమస్యలను తెలుసుకుంటూ ప్రతి సమస్యను తాను దగ్గరుండి పరిష్కరిస్తూ గ్రామంలో ఏ సమస్య లేకుండా చూసుకునే బాధ్యత పూర్తిగా సర్పంచ్ దే అని రాబోయేది ఎండాకాలం ఎండాకాలంలో ప్రధాన సమస్య నీరు ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో నీటి సమస్య లేకుండా చూసుకునే బాధ్యత సర్పంచి దే నని గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులను దుర్వినియోగం చేస్తేసహించేది లేదని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరస్వామి ఎమ్మార్వో నాగజ్యోతి మండల వ్యవసాయ మహమ్మద్ అధికారి అబ్దుల్ మాలిక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి మండలంలోని సర్పంచులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# తాత జ్ఞాపకార్థం సేవా మార్గంలో వేం మనవళ్లు

- అర్పణపల్లి గ్రామంలో సేవా కార్యక్రమంలో వేం మనవళ్ళు
- అర్పణపల్లి, కిష్టాపురం తండాలో రూ.40 వేల విలువైన బల్లల పంపిణీ..
- వేం పురుషోత్తం రెడ్డి స్మారకార్థం ఆదర్శ కార్యక్రమం



కేసముద్రం,ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ (సూర్య) : పెద్దల జ్ఞాపకాన్ని కేవలం సంస్మరణలకు పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా నిలబెట్టిన ఒక ఆదర్శ ఘటన అర్పణపల్లి గ్రామంలో వెలుగు చూసింది. గ్రామానికి చెందిన దివంగత వేం పురుషోత్తం రెడ్డి స్మారకార్థంగా ఆయన మనవళ్లు అర్జవ్ కృష్ణ రెడ్డి, అవ్యాన్ రెడ్డి కలిసి సుమారు రూ.40 వేల విలువైన బల్లలను అర్పణపల్లి గ్రామ స్మశానం వాటికలో, కిష్టాపురం తండాలో ఏర్పాటు చేశారు.

స్మశాన వాటికలో అవసరాన్ని గుర్తించి...గ్రామ స్మశానం వాటికకు వచ్చే కుటుంబ సభ్యులు, బంధువులు నిలబడి ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు విశ్రాంతి తీసుకునేందుకు సరైన సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని కుటుంబ సభ్యులు గమనించారు. ఈ సమస్యకు పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో బల్లలను ఏర్పాటు చేశారు.అలాగే కిష్టపురం తండాలో,గ్రామం పంచాయతీ లో ప్రజలకు ఉపయోగపడేలా బల్లలు అందజేశారు.అక్కడి ప్రజలు ఈ సేవా కార్య క్రమాన్ని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

తాత చూపిన మార్గం...మనవళ్లలో సేవాభావం

వేం పురుషోత్తంరెడ్డి గ్రామంలో సామాజిక సేవా అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతుగా నిలిచిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. గ్రామాభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం పట్ల ఎప్పుడూ చొరవ చూపేవారని గ్రామ పెద్దలు గుర్తుచేశారు.ఆయన స్ఫూర్తితోనే మనవళ్లు అర్జవ్ కృష్ణ రెడ్డి, అవ్యాన్ రెడ్డి ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారని కుటుంబ సభ్యులు తెలిపారు. "పెద్దల జ్ఞాపకం నిలిచిపోవాలంటే సమాజానికి ఉపయో గపడే పనులు చేయాలి" అన్న ఆలోచనతో ఈ కార్యక్రమం నిర్వహించామని వారు పేర్కొన్నారు.

గ్రామ ప్రజల ప్రశంసలు

బల్లల పంపిణీ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, యువత, మహిళా సంఘాలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, "వేం మనవళ్లు "సేవా కార్యక్రమాల్లో ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు.స్మశాన వాటికలో ఏర్పాటు చేసిన బల్లలు అక్కడికి వచ్చే వారికి సౌకర్యాన్ని కల్పించనున్నాయి. అర్పణపల్లి గ్రామం, కిష్టాపురం తండా ప్రజలు సైతం ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

వేం మనవాళ్ళు ఆదర్శం

ఈ కార్యక్రమం ద్వారా చిన్నారులు ఒక స్పష్టమైన సందేశం అందించారు. పెద్దల జ్ఞాపకార్థం చేసే సేవలు సమాజానికి ఉపయోగపడేలా ఉంటేనే ఆ జ్ఞాపకం చిరస్థాయిగా నిలుస్తుంది.రూ.40 వేల విలువైన బల్లల పంపిణీ ద్వారా అర్పణపల్లి గ్రామంలో ఒక మంచి ఆలోచనకు శ్రీకారం చుట్టిన ఈ చిన్నారులు అందరికీ ఆదర్శంగా నిలిచారు.

తాత జ్ఞాపకం...సేవగా మారిన సందర్భం

అర్పణపల్లి గ్రామంలో జరిగిన ఈ సేవా కార్యక్రమం కుటుంబ బంధాలు, సంస్కారం, సామాజిక బాధ్యతలను ప్రతిబింబిస్తూ మండల స్థాయి లో ప్రశంసలు అందుకుంటున్నారు.

# ప్రీ ప్రైమరీ డిజిటల్ ఉపకరణాల ప్రారంభం



కేసముద్రం,ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్(సూర్య): కేసముద్రం మండలం, పీక్లాతండ శివారు బోడగుట్ట తండాలో పూర్వ ప్రాథమిక విద్య తరగతుల కోసం ప్రభుత్వం పంపిణీ చేసిన డిజిటల్ ఉపకరణా లను గ్రామ సర్పంచ్ ఝాన్సీ నరేష్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రీ ప్రైమరీ తరగతుల కోసం వచ్చిన మంచి ఉపకరణాలను ఉపయోగించుకొని విద్యా భివృద్ధికి దోహదపడాలని అన్నారు.పూర్వ ప్రాథమిక పాఠశాల బోడగుట్ట తండా కు మంజూరు అయి నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. పాఠశాలకు వచ్చిన రకరకాల టిఎల్ఎం, రంగురంగులతో కూడిన చిత్రాలు, పిల్లలను ఆకర్షించే విధంగా ఉన్న బోర్డులు, ఆట వస్తువులు, కుర్చీలు, అద్దాలు ప్లే వే మెథడ్ లో ఉపయోగించే వస్తువులు, డిజిటల్ ఉపకరణాలు పిల్లలకు బాగా ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం డివి రమణ, ఉపాధ్యాయుడు గనె యాదగిరి, ప్రీ ప్రైమరీ టీచర్ గుగులోతు మైబు, గుగులోతు శిరీష, అంగన్వాడి టీచర్ గుగులోతు నీల,పద్మ పాల్గొన్నారు.

# గాలివానతో నష్ట పోయిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్



గూడూరు ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్( సూర్య): బుధవారం రోజున కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన పంటలను గురువారం రోజున ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్ ఏఈఓ అలేఖ్య అధికారులతో వెంగంపేట, కోబాల్ తండా గ్రామపంచాయతీ లో అకాల గాలివాన బీభత్సానికి నష్టపోయిన పంటలను పరిశీలించారు ,ఇప్పటివరకు మండలంలో మొత్తం 14 గ్రామాలలో 480 మంది రైతులు 780 ఎకరాలలో మొక్కజొన్న పంట నష్టానికి గురై నట్టు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టే వెంకన్న, ఒర్సు బిక్షపతి,పొన్న సురేందర్,కట్ల నరేందర్ రెడ్డి, అదొండయాకస్వామి, మల్లేశం, శ్రీను, చిరంజీవి, పాల్గొన్నారు.

# మనుషులకు పశువులకు తీవ్ర అవస్థగా మారిన దోమల బెడద

## - తండాను పరిశుభ్రంగా ఉంచడంలో నిర్లక్ష్యం చూపిస్తున్న గ్రామ అధికారులు



నెల్లికుదురు ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్(సూర్య) గ్రామంలోదోమల బెడదతో మనుషులు, పశువులు తీవ్రఅవస్థలు ఎదుర్కొంటున్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు గ్రామ ప్రజలు వాపోతున్నారు.మండలంలోని శ్రీరాజ్య తండాకి చెందిన కళ్యాణ్ విలేకరులతో మాట్లాడుతూ అడవి ప్రాంతానికి సమీపంలోమా తండా ఉన్నందున విపరీతమైన దోమలు కీటకాలతో తండావాసులు పశువులుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలుమార్లు గ్రామ సర్పంచ్ కార్యదర్శులకు విన్నవించుకోవడం జరిగిందని,అయినా వాటి నిర్మూలనకు ఎటువంటి చర్యలు చేపట్టకపోగాఈ విషయాన్ని పట్టించుకోవడంలేదని అన్నారు. మండల జిల్లా అధికారులు ఎలాగైనాస్పందించి దోమల నివారణకు మా తండాలో దోమల నియంత్రణ మందును పిచికారి చేయాలని కోరారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి పాత్రలే శ్రీరామరక్ష

## - జాతీయ హరిత దళ జిల్లా కోఆర్డినేటర్ గౌసియా బేగం






లింగాలఘణపూర్ ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ (సూర్య) : ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడమే కాకుండా, మానవ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తోందని జాతీయ హరిత దళ జిల్లా కోఆర్డినేటర్ గౌసియా బేగం ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం లింగాలఘన్పూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ కేజీబీవీలో మట్టి పాత్రల తయారీపై ప్రత్యేక వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా గౌసియా బేగం గారు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలికి, పర్యావరణ రక్షణకు మట్టి పాత్రల వినియోగం అత్యుత్తమ ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. పూర్వీకుల కాలం నాటి సహజసిద్ధమైన పద్ధతులను అలవర్చుకోవడం ద్వారానే మనం ప్రకృతిని కాపాడుకోగలమని విద్యార్థులకు వివరించారు. జనగామ జిల్లా కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి పాత్రల తయారీపై ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు. కుమ్మరి చక్రంపై మట్టి ముద్దను రకరకాల ఆకారాలుగా మార్చే విధానాన్ని విద్యార్థులు ఆసక్తిగా గమనించి, స్వయంగా పాత్రలను తయారు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడమే కాకుండా, ప్రకృతిపై బాధ్యతను పెంచుతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్. అన్నపూర్ణ తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రకృతి స్నేహపూర్వక జీవనశైలిని అలవాటు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి మృతి ఘటనపై ఆగ్రహం రహదారి దిగ్బంధం

## - ముల్కనూర్‌లో బీసీ, దళిత సంఘాల ఆందోళన
## - నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 26(మేజర్ న్యూస్ సూర్య): నాగర్‌కర్నూలు జిల్లా కుమ్మెరగట్టు మల్లన్న జాతరలో జరిగిన అమానుష ఘటనకు నిరసనగా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో గురువారం బీసీ సంఘం నాయకులు ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ నిరసనకు దళిత ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. చిన్నారి మృతికి కారణమైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ, దేవుడి దర్శనానికి వెళ్లిన నిరపరాధ కుటుంబంపై కేవలం తక్కువ కులానికి చెందినవారనే కారణంతో దాడి చేయడం దారుణమని ఖండించారు. చిన్నారి మృతికి కారణమైన నిందితులను వెంటనే అరెస్టు చేసి హత్య కేసు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, తగిన నష్టపరిహారం ప్రకటించాలని కోరారు. నిరసనతో కొంతసేపు ప్రధాన రహదారిపై వాహన రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు జోక్యం చేసుకుని నాయకులతో మాట్లాడటంతో ఆందోళన విరమించారు.

# కేజీబీవీని తనిఖీ చేసిన రెవెన్యూ అధికారులు





తరిగొప్పుల ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ సూర్య : విద్యార్థుల విషయంలో ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేసి విద్యార్థుల అభివృద్ధికి బాటలు వేయాలని తరిగొప్పుల తహసిల్దార్ మహిపాల్ రెడ్డి అన్నారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని కేజీబీవీలో గురువారం రోజున ఆకస్మిక తనిఖీ నిర్వహించారు దానిలో భాగంగా స్టాక్ రిజిస్టర్ హాజరు పట్టికను టాయిలెట్స్ వంటగది మెడికల్ మిగతా విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ రామారావు ఎమ్మార్ఐ ఆంధ్రయ పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మన అందరి బాధ్యత

## - టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి




మహబూబాబాద్, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఆదేశాల మేరకు, టౌన్ డీఎస్పీ తిరుపతిరావు సూచనలతో "అరైవ్ అలీవ్ 2026" కార్యక్రమం రెండో దశలో భాగంగా టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 22 నుండి 28 వరకు వారం రోజుల పాటు "అరైవ్ అలీవ్ 2026" రెండో దశ ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా లైన్ డ్రైవింగ్, సేఫ్టీ ఓవర్‌టేకింగ్, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం పై కఠిన చర్యలు, భారీ వాహన డ్రైవర్లకు కంటి పరీక్షలు, రక్షణాత్మక డ్రైవింగ్ పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా సుమారు 60 మంది డీసీఎం మరియు ఆటో డ్రైవర్లకు స్థానిక శ్రీ మహాలక్ష్మి ఐ హాస్పిటల్‌లో డా. కాలేరు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. అలాగే టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో సుమారు 50 మంది డ్రైవర్లకు డిఫెన్సివ్ డ్రైవింగ్‌పై అవగాహన కల్పించారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు సహకరించాలని ఇన్స్పెక్టర్ కోరారు. రోడ్డు భద్రత నియమాలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులకు వినతి పత్రం అందజేసిన మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్



నల్లబెల్లి ఫిబ్రవరి 26 సూర్య మేజర్ న్యూస్. నర్సంపేట నియోజకవర్గం లో రైతు సోదరులు 68 వేల ఎకరాలలో పండించిన మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడానికి నర్సంపేట నియోజకవర్గంలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నర్సంపేట శాసనసభ్యులు గౌరవ శ్రీ దొంతి మాధవ రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ శ్రీ సురేందర్ మోహన్ వినతి పత్రం అందజేసిన నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ పాలాయి శ్రీనివాస్ ఈ యొక్క కార్యక్రమంలో వరంగల్ జిల్లా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు భూంపెల్లి దేవేందర్ రావు గారు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేను కలిసిన రామన్న నాయక్



బచ్చన్నపేట ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ (సూర్య) : యూసుఫ్‌గూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్‌ని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాలోతు రామన్న నాయక్ ,పూలపల్లి శ్యామ్ సుందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఎస్టీల పలు సమస్యలపై చర్చించి వాటి సాధనకు కృషి చేయాలని కోరారు.

# వేగం కన్న ప్రాణం మిన్న

## - నిదానమే ప్రధానం

## - ఎ ఎస్సై వెంకట్ రెడ్డి పిలుపు







గార్ల, 26 ఫిబ్రవరి సూర్య (మేజర్ న్యూస్) రోడ్ల మీద ప్రయాణం చేసే వాహన ఛోదకులు నిదానమే ప్రధానంగా వాహనాలు నడపాలని, "వేగం కన్న ప్రాణం మిన్న" అని ఎ ఎస్సై వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు, స్థానిక ఎస్సై బీ సాయి కుమార్ సూచనలో భాగంగా గురువారం "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా తోలుత మండల కేంద్రంలోని నెహ్రూ కూడాలిలో వాహన ఛోదకులకు స్థానికులతో పాటు కస్తూరి బా గాంధీ బాలికల పాఠశాల, ప్రభుత్వ బాలికల కళాశాల విద్యార్థులకు "ప్రమాదలకు అడ్డు కట్ట ఎలా" అనే అంశం పై ఆయన చక్కని అవగాహన కల్పించారు. ఎ ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధానంగా రోడ్డు ప్రమాదాలతోనే అత్యధికంగా మరణాలు జరుగుతున్నాయని, కొందరు అవయావాలు కోల్పోతున్నారని, మరికొందరు జీవిత కాలం మంచానికే పరిమితమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాహన ఛోదకులు ప్రతి ఒక్కరు సీట్ బెల్ట్, హెల్మెంట్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి, ట్రాఫిక్ రూల్స్ తెలిసి ఉండాలని, అస్సలు మద్యం సేవించ వద్దని, తాగి డ్రైవింగ్ చేయడం నేరమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యధికారి రాజ్ కుమార్ జాదవ్, ఉపాధ్యాయులు గంగావత్ శ్రీనివాస్ నాయక్, మాలోత్ రాములు నాయక్, ఈరు నాయక్, పోలీస్ సిబ్బంది సిరాజ్ పాషా, హన్మంతు నాయక్ పాల్గొన్నారు.

# రజకులకు రక్షణ చట్టం తేవాలి

## - పసిపాపను హత్య చేసిన అగ్రకులాల పెత్తందారులను కఠినంగా శిక్షించాలి

## - కొడకండ్ల రజక వృత్తిదారుల సంఘం ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో

కొడకండ్ల,ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ (సూర్య) అమరవీరుల స్తూపం వద్ద కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో గత బుధవారం రోజున మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రజక దంపతులు స్వామివారి దర్శనం కోసం గుడిలోకి ప్రవేశించగా రజక కులస్తులు టికెట్టు లేకుండా గుడిలో పడికి రావద్దు అని రజకులపై దాడి చేయడం దుర్మార్గమని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో క్యాండిల్ వెలిగించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగారజక సంఘం రాష్ట్ర నాయకులు దూదిగాని నాగరాజు వారు మాట్లాడుతూ కుటుంబ సభ్యులు మాపై దాడి జరపొద్దని,బాధితులు పెత్తందారుల కాలపై పడి దండం పెట్టారని కీర్తి తన రెండు నెలల బిడ్డను పెత్తందారు కాళ్లపై వేసి కొట్టొద్దని ప్రాధేయపడ్డ కనికరించకుండా ఆవేశంతో ఊగిపోయిన పెత్తందారులు, బిడ్డను కాళ్లతో తన్ని విసిరేశారు. దీనితో ఆ బిడ్డ కొన ఊపిరితో అపస్మారస్థితిలోకి వెళ్లిపోవడం జరిగింది.ఆసుపత్రికి తీసుకెళ్లగా ఆ పసిపాప మృత్యువుతో పోరాడి శనివారం రోజు మరణించిందని వారు అన్నారు.అగ్రకులాల పెత్తందారులను ప్రభుత్వం కాపాడుకోవాలన్నది సరైనది కాదని అన్నారు. పసిపాప హత్యకు కారణమైన దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించే వరకు మా పోరాటం కొనసాగుతుందని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. రోజురోజుకి అగ్రకుల పెత్తందారులు అత్యంత వెనుకబడిన రజకులపై దాడులు చేస్తూ హత్యలు గావించే స్థాయికి అగ్రకులస్తులు ఉన్నారని నెలలు నిండిన పసిబిడ్డని నిర్ధాక్షణంగా దుర అహంకారంతో హత్య చేయడం దుర్మార్గపు చర్య అన్నారు.నిందితులని తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని,బాధిత కుటుంబానికి రక్షణ కల్పించి నష్టపరిహారాన్ని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రజకులపై దాడులను ఇలాంటి అరాచకాలను అడ్డు ఆపేందుకు రజకులకు రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి రాజుల గురువయ్య,ఐతరాజు. రాజు,కొండ్రాతి ఉపేందర్,దూదిగాని ఎల్లయ్య,రెడ్డి రాజుల సోమరాములు,కొండాపురం శ్యామ్,చెరుకు శ్రీకాంత్,సోమేశ్, కోటి ప్రభాకర్ మహేష్, కమలాకర్, యాకయ్య,లక్ష్మణ్ పాల్గొన్నారు.



# బిల్లులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలి

## - సబ్ ఇంజనీర్ మధు





గార్ల, 26 ఫిబ్రవరి సూర్య (మేజర్ న్యూస్) విద్యుత్ వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించి అభివృద్ధి కి సహకరించాలని మండల సబ్-ఇంజనీర్ హన్మకొండ మధు అన్నారు. గురువారం ఆయన తమ సిబ్బందితో ఊరూర కాలి నడకన ఇల్లిల్లు, వ్యాపారస్థులు, రైతులను స్వయంగా కలిసి నిలిచిన బకాయిలను చెల్లించాలని కోరుతూ.. బకాయిలు ఉన్న వారి వద్ద బిల్లులు కట్టించుకుంటూ.. చెల్లించని మొండి బకాయిల వారికి విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఏఈ మధు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం పేదలకు రెండు వందల యూనీట్ల వాడకం వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుందన్నది అందరికి తెలిసిందేనన్నారు. ఇతర గృహ వినియోగ దారులతో పాటు రైతులు, వ్యాపారస్తులు సకాలంలో బిల్లులు చెల్లించాలని ఆయన కోరారు. ఆయన వెంట విద్యుత్ సిబ్బంది అఫ్రోజ్, రవి, సుధాకర్, అజయ్, సతీష్, వెంకన్న, నరేష్, నరేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# వాహనదారుల సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా అరైవ్ - అలైవ్ కార్యక్రమం

## - దేవరుప్పుల ఎస్ఐ ఊర సృజన్ కుమార్




దేవరుప్పుల ఫిబ్రవరి 26 మేజర్ న్యూ (సూర్య): రోడ్డు ప్రమాదాలను తగ్గించి వాహనదారుల సురక్షిత ప్రయాణాలను ప్రోత్సాహించాలనే లక్ష్యంతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసఉత్సవాలలో భాగంగా 'అరైవ్ - అలైవ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ ఊర సృజన్ కుమార్ తెలిపారు. గురువారం దేవరుప్పుల మండల కేంద్రంలో అరైవ్--అలైవ్ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... ప్రతి వ్యక్తి సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడమే అరైవ్--అలైవ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు కచ్చితంగా పాటించడం, సేఫ్ అండ్ డిఫెన్సివ్ డ్రైవింగ్ అనుసరించడం ద్వారా ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, ఫోర్ వీలర్ వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ముందుగా రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని ఎస్ఐ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది జర్నలిస్టులు ప్రజలు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ మేనేజర్‌కు గుడిపుడి నవీన్ రావు సన్మానం



మరిపెడ,ఫిబ్రవరి 26,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బీచ్ రాజు పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జరుపుల తండాకు చెందిన జరుపుల దీప్ రాజ్ గ్రామీణ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ గా ఎంపికైన సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు గురువారం వారి స్వగృహంలో దీప్ రాజ్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జరుపుల పద్మ బద్రు నాయక్,బిక్కు,భావుసింగ్, రమేష్,రాములు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి

- ఇటుక బట్టీలను దూరంగా తరలించాలి
- జిల్లా అధ్యక్షులు రామ్మూర్తి నాయక్
- తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేత



మరిపెడ,ఫిబ్రవరి 26,మేజర్ న్యూస్(సూర్య): ఇటుక బట్టీలను మండల కేంద్రంతో పాటు గ్రామాలకు దూరంగా తరలించాలని కోరుతూ మరిపెడ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కృష్ణవేణికి గురువారం ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు భూక్య రామ్మూర్తి నాయక్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు మండలిలోని గ్రామాలకు ఆనుకొని ఉన్నటువంటి మట్టి ఇటుక బట్టీలను దూరంగా పంపించాలన్నారు. మండలంలో ఉన్నటువంటి ఎక్కువ మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. మండల కేంద్రం మరిపెడకు ఏదో ఓ పనిపై ప్రజలు నిత్యం వెళ్తూనే ఉంటారు.ప్రధాన రహదారి ప్రక్కన ఇటుక బట్టీలు ఏర్పాటు చేయకూడదని తెలిసినప్పటికీ ఇటుక బట్టీలు ఏర్పాటు చేసి ఇటుకల వ్యాపారానికి పాల్పడుతున్నారని ఆరోపించారు.మట్టితో తయారు చేసిన ఇటుకలను వరి ధాన్య ఊకతో కాలుస్తున్న సమయంలో దట్టమైన పొగ వెలబడుతుంది.రహదారి పక్కనే బట్టీలు ఉన్నందున పొగ రోడ్డుపైకి వ్యాపించి వాహనదారుల రాకపోకలకు ఇబ్బందిగా మారడంతో పాటు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు.వచ్చే వాహనాలు పోయే వాహనాలు కనబడి కనిపించకుండా మసక మసక కనిపిస్తుండడంతో ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొందని తెలిపారు. దీంతో పాటు ఊక కాలిన అనంతరం బూడిద గాడుపులో కొట్టుకు వచ్చి వాహనదారులు, బాటసారులు,ప్రయాణికుల కళ్ళలో పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా దుమ్ము ధూళి,పొగ వీటి కారణంగా పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని సంబంధిత అధికారులు వారిపై ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆయన కోరారు.రైతు పొలాలకు పోలవలసిన చెరువులోని సారవంతమైన రేగడి మట్టిని అనుమతులు లేకున్నా అక్రమంగా డంపులుగా నిలువ చేస్తున్నారన్నారు. కొంతమంది దళారులు ఇటిక బట్టి యజమానులతో చేతులు కలిపి చెట్లను నరికి ఇటుక బట్టిలకు వాడుతున్నారని,తక్షణమే సంబంధిత అధికారులు చెట్లను నరికే వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కర్ర లోడుతో వెళ్తున్న వాహనాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబంధిత కార్యాలయం ముందు ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు లూనావత జగన్ నాయక్, విజయ్ నాయక్,రాములు నాయక్,నాగు నాయక్, భావుసింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలి

- కూలీలకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- నీలికుర్తి సర్పంచ్ తొట్టి గౌతం



మరిపెడ,ఫిబ్రవరి 26,మేజర్ న్యూస్(సూర్య):జాబ్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తొట్టి గౌతం అన్నారు.గురువారం ఆయన నీలికుర్తి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీలు పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గౌతం మాట్లాడుతూ కూలీలందరికీ ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పనులు ఎక్కువగా జరుగుతాయని,అర్హులైన ప్రతి కూలీకి పని కల్పించి లబ్ది చేకూరేవిధంగా చూడాలన్నారు.ఉపాధి హామీ పనుల వద్ద కూలీలకు ఇబ్బందులు తలెత్తకుండా వసతులు కల్పించాలని సూచించారు.ఎండలు పెరుగుతున్నందున పని ప్రదేశంలో నీడ,తాగు నీరు వంటి సౌకర్యాలు కల్పించే చూడాలన్నారు.గ్రామీణ ప్రాంతాల నుండి వలస కూలీలను నివారించేందుకు ప్రభుత్వం ఈ పనులు చేపట్టిందని,గ్రామంలోని జాబ్ కార్డ్ కలిగిన కూలీలు పనులను చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వినోద్, శరత్, బిక్షం,తండా వెంకన్న,రసాల కొమురయ్య, లక్ష్మది,ఆకుల వెంకన్న,అనపర్తి మధు, భరత్,రసాల నవ్య,కిరణ్ కుమార్,మారగాని రాకేష్, ఫీల్డ్ అసిస్టెంట్ గంధసిరి వెంకన్న,కూలీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు హైదరాబాద్ జరిగే వందేళ్ళ కమ్యూనిస్టు మహాసభ సందర్భంగా నిర్వహించే సభను జయప్రదం చేయండి

- సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ కమిటీ ఆధ్వర్యంలోవాల్ పోస్టర్స్ ఆవిష్కరణ
- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు.
- కామ్రేడ్ బుర్కా వెంకటయ్య





కొత్తగూడ ఫిబ్రవరి 26 (మేజర్ న్యూస్ (సూర్య) : నేడు ఫిబ్రవరి 27 న హైదరాబాద్ మహానగరంలోని సుందరయ్య విజ్ఞానకేంద్రం లో కమ్యూనిస్ట్ మహాసభ జరిగి వంద సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సభ నిర్వహిస్తుంది ఇట్టి సభను జయప్రదం చేయాలనీ కోరుతూ కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ( ఎంఎల్ ) న్యూడెమోక్రసీజిల్లానాయకులు కామ్రేడ్ బుర్కా వెంకటయ్య మాట్లాడుతూ భారతదేశం ఒక అర్ధ వలస, అర్ధ బుస్వామ్య వ్యవస్థ అని, దీనిని కూల్చివేసి నూతన వ్యవస్థ ఏర్పాటు చేయడం కోసం విప్లవ పందా మార్గం లో కమ్యూనిస్ట్ నాయకులు అందరూ కలిసి నూతన నాయకత్వం ఏర్పాటు చేసుకోవడానికి ఒక మహాసభ ఏర్పాటు చేసారూ ఆ మహాసభ ఏర్పడి వందేళ్ళు పూర్తి అయినా సందర్భంగా హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో సభ ను న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఈ యొక్క సదస్సులో జేవీ చలపతిరావు, అధ్యక్షత వహించగా వేములపల్లి వెంకటరామయ్య, పి ప్రసాదు, సాదినేని వెంకటేశ్వరరావు, జి ఝాన్సీ, ఆవునూరి మధు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అఖిల భారత రైతుకుల సంఘం జాతీయ అధ్యక్షులు, సిపిఎంఎల్ లో డెమోక్రసీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తదితరులు ప్రసంగిస్తారని వారు తెలియజేశారు, కావున ప్రజలు విప్లవ శ్రేయోభిలాషులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గూడూరు డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ సూర్యం, తో పాటు బూర్కా బుచ్చి రాములు, తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ మరియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ వెంకన్న, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ మాజీ వైస్ ఎంపీపీ భూక్య శంకర్,ఇడంపాక శ్రీశైలం, జామ్లా, పూర్ణచందర్, రాజేందర్, నాగేష్, రామ్ ధన్, ఈర్య, మోహన్, నిర్మల, శారద, లింగయ్య, తోలెం వెంకన్న,బిచ్చు,రవీందర్, ,రవి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌కు సన్మానం



కేసముద్రం,ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపాలిటీ తొలి చైర్ పర్సన్ గా గురువారం బాధ్యతలు స్వీకరించిన బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావును ప్రముఖ జర్నలిస్ట్ తాడూరి ఉమేష్,నారాయణపురం గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు తాడూరి కవిత దంపతులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్లాట్ యజమానుల రిలే దీక్షకు మద్దతు తెలిపిన 3వ వార్డు సిపిఎం కౌన్సిలర్ బూడిది జ్యోతి



జనగామ టౌన్ సూర్య ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్: జనగామ నుండి దుద్దెడ రోడ్డు వరకు 365 జాతీయ రహదారి నిర్మాణంలో జనగామ పట్టణంలో ఏకశిలా గడ్డకు ప్లాట్లు కోల్పోతున్న భూ యజమానులు నష్టపరిహారం ఇవ్వాలని చిన్న చిన్న కారణాలతో ఇబ్బందులు పెడుతున్న తీరును నిరసిస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారానికి మూడో రోజుకు చేరుకున్నాయి. దీక్షలను మూడవ వార్డు సిపిఎం కౌన్సిలర్ బూడిద జ్యోతి సందర్శించి వారి పోరాటానికి మద్దతు తెలిపి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాయ కష్టం చేసి ఒక్కొక్క రూపాయి పోగేసుకుని భవిష్యత్తు అవసరాల కోసం అని ప్లాట్లు కొనుక్కుంటే ప్రభుత్వం జాతీయ రహదారి నిర్మాణంలో వారి ప్లాట్లను గుంజుకున్నది నష్టపోతున్న బాధితుల పక్షాన మానవతా దృక్పథంతో ఉండాల్సిన అధికారులు కొర్రీలు పెట్టి వీరిని ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి అలాగే భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకుపోతారని బాధిత ప్లాటు యజమానుల పక్షాన నిలబడతానని వారు అన్నారు. ఇప్పటికైనా తక్షణం జిల్లా కలెక్టర్ సమస్య పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి బాధిత ప్లాటు లబ్ధిదారులు తీగుల్ల భూపాల్ రెడ్డి, ఎనుగుల వేలంగిని, ఏనుగుల సునీత, శ్రీలత, లలిత, ఆండాలు, పరమేశ్వరి, సతీష్, బస్వా కొమురయ్య, వెంకట్రామి రెడ్డి, ఉప్పరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం మున్సిపాలిటి తొలి చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన బానోత్ సునీత వెంకన్న

- వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వరరావు
- పాలకమండలి నిరంతరం ప్రజాసేవలో ఉండాలి
- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్




కేసముద్రం,ఫిబ్రవరి 26 , మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపల్ తొలి చైర్పర్సన్ గా గురువారం బానోత్ సునీత వెంకన్న పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వైస్ చైర్ పర్సన్ గా డాక్టర్ అల్లం రమ నాగేశ్వరరావు తో పాటు 14 మంది వార్డు కౌన్సిలర్లుగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత ఎమ్మెల్యే మురళి నాయక్ చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్ తో పాటు వార్డు కౌన్సిలర్లను మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, పేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఆశీర్వదించి ఇచ్చిన పదవులను బాధ్యతా యుతంగా నిర్వహించుకుంటూ పాలకమండలి బాధ్యులు నిత్యం ప్రజా సేవలోప్రజల మధ్యలో ఉంటూ కష్టాల్లో అండగా ఉండి అభివృద్ధికి దోహదపడాలని అన్నారు. చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ కౌన్సిలర్లకు అభినందనలు తెలిపి అందరూ సమన్వయంతో పనిచేసి నూతన మున్సిపాలిటీ కేసము ద్రాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దాల న్నారు. కేసముద్రం మున్సి పాలిటీకి తొలి చైర్ పర్సన్ గా బానోత్ సునీత వెంకన్న బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సి పాలిటీకి తొలి చైర్ పర్సన్ గా కావడం చాలా సంతోషంగా ఉందని, ప్రజల సమస్యను పరిష్కరించడానికి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి నూతనంగా ఏర్పడిన కేసముద్రం మునిసి పాలిటీని పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ఆశీస్సులతో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజా పాలన ప్రతినిధిగా నిత్యం ప్రజాసేవలో ఉంటానని అన్నారు. పాలకమండలి సహకారంతో కేసముద్రం మున్సిపాలిటీని ఆదర్శంగా తీసుకునే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు , గ్రామ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు,ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యూత్ కాంగ్రెస్ బాధ్యులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య సమరయోధుడు, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు నల్లకన్ను మృతి

- బడుగు బలహీన వర్గాలకు తీరనిలోటు
- బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు



హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 26 ,మేజర్ న్యూస్ సూర్య, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు సిపిఐ సీనియర్ నాయకులు తమిళనాడు గాంధీగా పేరొందిన కామ్రేడ్ ఆర్. నల్లకన్ను(101) బుధవారం చెన్నైలో కన్ను మూయడం అత్యంత బాధాకరమని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు తెలిపారు. వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం,కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.దేశ స్వాతంత్రం కోసం సాగిన సమరంలో ప్రముఖ పాత్రవహించి,చిత్ర హింసలకు గురై, సుదీర్ఘకాలం జైలు శిక్ష అనుభవించారని , రైతు కూలీల కోసం, సామాజిక న్యాయం కోసం భూమి కోసం భుక్తి కోసం కుల వివక్షతకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన మహోన్నత నేత నల్లకన్ను అని కొనియాడారు. నాటి తమిళనాడు ముఖ్యమంత్రి ఎం. కరుణానిధి తమిళనాడుకు" పెరియార్ రామస్వామి ఒక కన్ను అయితే నల్ల కన్ను మరొక కన్ను" అని చెప్పారంటే ఆయన గొప్పతనం ఏమిటో ఎవరికైనా అర్థమవుతుందన్నారు.తాను నమ్మిన సిద్ధాంతాన్ని చిత్తశుద్ధితో ఆచరించి నిరాడంబర జీవితం గడిపిన నల్ల కన్ను సిపిఐ తమిళ నాడు రాష్ట్ర కార్యదర్శిగా జాతీయ కార్యవర్గ సభ్యుడిగా సుదీర్ఘకాలం పని చేశారన్నారు. అణగారిన వర్గాల, దళితుల, బడుగు బలహీన వర్గాల ప్రజా హక్కుల కోసం, కుల వివక్షకు వ్యతిరేకంగా విరామ మెరుగక పోరు సల్పిన కామ్రేడ్ నల్లకన్ను మృతి బడుగు బలహీన వర్గాల వారికి తీరనిలోటన్నారు. పదవులకు,సన్మానాలకు సత్కారాలకు దూరంగా నైతిక విలువలతో కూడిన వారి జీవితం ఎంతో స్ఫూర్తిదాయకమని నేటి యువతరం వారిని ఆదర్శంగా తీసుకుని కులవివక్ష,ఆర్థిక అసమానతలు ,దోపిడీ లేని సమ సమాజ నిర్మాణం కోసం పోరాటాలు కొనసాగించడమే వారికి నిజమైన నివాళులు అర్పించినట్లు కాగలదన్నారు. ప్రజా సేవకే జీవితాన్ని అంకితం చేసిన నల్ల కన్ను మరణాంతరం తన భౌతిక కాయాన్ని వైద్య విద్యార్థుల పరిశోధన నిమిత్తం మెడికల్ కళాశాలకు అప్పగించాలన్న కోరిక మేరకు గురువారం చెన్నై లోని వైద్య కళాశాలకు కుటుంబ సభ్యులు పార్టీ నాయకత్వం అందజేసినట్లు వెంకట్రాములు తెలిపారు.

# నిరుపేద దంపతులకు హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ చేయూత



గణపురం రూరల్ ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ సూర్య: చెల్పూర్ శివారు పాపయ్యపల్లి గ్రామానికి చెందిన నిరుపేద దంపతులు శీలం స్వప్న, దేవేందర్ లకు హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ అండగా నిలిచి చేయూతనందించారు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన సంధ్య కు గొల్లపల్లి గ్రామానికి చెందిన బండి రాకేష్ తో వివాహం జరుగగా రిసెప్షన్ కు హాజరై నూతన వధు వరులను ఆశీర్వదించి పెల్లి కూతురుకు పట్టుచీర కానుకగా అందజేశారు.